జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 05 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 119 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:56 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : ధూమ్ర యోగము , ఫలితము: ధననష్టము , కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## ఆగస్టు 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**నెలరోజులపాటు జరుగనున్న వర్షాకాల భేటీ**

న్యూఢిల్లీ,జులై4(ప్రజాజ్యోతి): జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల

మిగతా12లో..

## ఈద్గాను వివాదాస్పద నిర్మాణంగా గుర్తించలేం

**శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై హైకోర్టు**

ప్రయాగ్‌రాజ్,జులై 4(ప్రజాజ్యోతి): మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై అలహాబాద్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఆ జన్మభూమిలో షాహి ఈద్గా

మిగతా 2లో..

## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

**ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో తో సత్కారం**



న్యూఢిల్లీ,జూలై4(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు-అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల

మిగతా 12 లో..

# అబద్ధాలలో మోడీ సిద్ధహస్తుడు

**కేంద్రంలో అధికారంలోకి వస్తాం. .దేశాన్ని రక్షిస్తాం**

హైదరాబాద్,జులై 4(ప్రజాజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పురుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ,

మిగతా 2 లో..



**విదేశీలు చుట్టే మోడీకి.. మణిపూర్ వెళ్లే తీరిక లేదు**

- తెలంగాణకు 11 ఏళ్లలో చేసింది శూన్యం
- కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే
- రైతు సంక్షేమంపై చర్చిద్దాం రండి
- ఢిల్లీలో ఉండే మోడీ.. గల్లీలో ఉండే కెడీ అయినా రెడీ
- కేవలం 9రోజుల్లో 9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత తమదే
- ఎల్బీ స్టేడియం సామాజిక సదస్సులో సీఎం రేవంత్

## ఆపరేషన్ సిందూర్.. ముగ్గురితో యుద్ధం

- ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు
- పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం
- భారత్ బలగాల సమిష్టి విజయం ఇది
- డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్




న్యూఢిల్లీ,జులై 4(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో

మిగతా 12 లో..

## రోశయ్య అరుదైన రాజకీయ వేత్త

**బడ్జెట్ సర్దుబాటులో ఆయనది అందెవేసిన చేయి**

- 16సార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత రోశయ్యది
- రోశయ్య జయంతి వేడుకల్లో స్పీకర్ ప్రసాద్ కుమార్
- మాజీ సీఎం రోశయ్య విగ్రహం ఆవిష్కరణ
- లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే

హైదరాబాద్,జులై 4(ప్రజాజ్యోతి): దేశంలో ఒక రాష్ట్ర ఆర్థికమంత్రిగా అత్యధికంగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. అప్పులు చేయకుండా ఉన్నంతలో బ్జడెట్ ను సర్దుబాటు చేయడంలో రోశయ్యది అందెవేసిన చెయ్యని అన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమ

మిగతా 2 లో..



## గ్రూపులు కడితే సహించబోము

- మీనాక్షితో అంతా సమన్వయం చేసుకోవాలి
- పార్టీ వ్యవహారాలపై బయట మాట్లాడరాదు
- కాంగ్రెస్ నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక
- మంత్రుల సమన్వయ లోపంపై సీఎం అసహనం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనా నేతల చర్చ
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం
- అనిరుద్ రెడ్డి వ్యాఖ్యలపై టీపీసీసీ సీరియస్
- త్వరలో షోకాజ్ నోటీసులు ఇచ్చే అవకాశం?




హైదరాబాద్,జూలై4(ప్రజాజ్యోతి): పార్టీలో అందరూ ఐక్యంగా ముందుకెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. కొత్తపాత తేడా వద్దని.. త్వరలో అన్ని కమిటీల నియామకం పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక ఎన్నికలపై గాంధీభవన్‌లో టీపీసీసీ రాజకీయ

మిగతా 2 లో..

## ఆత్మాభిమానం మాన ఆయుధం

- బ్రిటిష్ వారిని ఈ ఆయుధంతో గడగడలాండించిన అల్లూరి
- ఆయన జీవితం భావి తరలాకు స్ఫూర్తి కావాలి
- అల్లూరి జయంతి సభలో రక్షన మంత్రి రాజ్‌నాథ్ సింగ్



హైదరాబాద్,జూలై4(ప్రజాజ్యోతి): చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్య్రం కోసం ప్రాణాలు వదిలారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్ళు ఎంతోమంది తమ ప్రాణాలు వదిలారు.. భారత స్వాభిమానం, తెలుగు రాష్ట్రాల్లోగుర్తుగా నిలిచిపోయారు.. అల్లూరి కేవలం పోరాట యోధుడే కాదు ప్రజలు కోసం అన్ని కోల్పోయిన నాయకుడు గుర్తుకు వస్తాడని అన్నారు. ఎలాంటి ఆయుధాలు లేని సమయంలో గిరిజనులను ఏకం చేసి బ్రిటిషర్లపై పోరాడిన వీరుడని అన్నారు. సాంస్కృతిక ఆత్మ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచుతుంది.. అల్లూరి పేరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశం మొత్తం గుర్తింపు ఉంది.. ఆడవుల నుంచి పుట్టిన పోరాటాలు ఇప్పటికీ గుర్తున్నాయి.. దశాబ్దాల పోరాటాలకు ఆయన మార్గదర్శనం చేశారు.. అడవుల్లో ఆయన పోరాటాలు బ్రిటిష్ వారిని వణికించాయి.. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఆయుధాలు

మిగతా 2 లో..

## తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం

**గతంలోనే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

హైదరాబాద్,జూలై4(ప్రజాజ్యోతి): నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పదవులు బీఆర్ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన

మిగతా 12 లో..

## ఖమ్మం-వరంగల్ రహదారిపై ఘోర ప్రమాదం

**రెండు లారీలు ఢీకొని మంటల్లో ముగ్గురు దహనం**

మహబూబాబాద్,జూలై4 (ప్రజాజ్యోతి): ఖమ్మం - వరంగల్ హైవేపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మరిపెడ శివారు కుడియాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీ క్యాబిన్‌లో ఒక్కసారిగా మంటలు

మిగతా 2 లో..

## నిలకడగా కేసీఆర్ ఆరోగ్యం

- అత్యుత్తమ వైద్యం అందించాలని సీఎం ఆదేశం
- ఆస్పత్రికి వచ్చి పరామర్శించిన కూతురు కవిత

హైదరాబాద్,జూలై4(ప్రజాజ్యోతి): భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్వల్ప అనారోగ్యంతో సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తాజాగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వైద్యులు బులిటెన్ విడుదల చేశారు. కేసీఆర్ నీరసంగా ఉండటంతో ఈ సాయంత్రం ఆస్పత్రిలో చేరారు. ఆయన శరీరంలో బ్లడ్ షుగర్ అధికంగా,

మిగతా 2 లో..



## పాశమైలారం సందర్శించిన సీఎస్ బృందం



**సిగాచి ప్రమాదస్థలిని పరిశీలించిన హైలెవల్ కమిటీ**

**ప్రమాద ఘటనలో మరొకరు ఆస్పత్రిలో మృతి**

సంగారెడ్డి,జూలై4(ప్రజాజ్యోతి): పాశమైలారంలోని సిగాచి ప్రమాద ఘటనా స్థలిని సీఎస్ రామకృష్ణ రావు నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ పరిశీలించింది. ప్రమాద స్థలిని హైలెవల్ కమిటీ సభ్యులు

మిగతా 2 లో..

## వీడని సందిగ్ధత..

- పాశమైలారలో లెక్కతేలని మృతుల సంఖ్య
- జాడ తెలియని మరో 9మంది కార్మికులు
- ఆందోళనలో కుటుంబ సభ్యులు

హైదరాబాద్,జూలై4(ప్రజాజ్యోతి): పాశమైలారం సిగాచీ పరిశ్రమలో పేలుడు జరిగి 5 రోజులు గడుస్తున్నా మృతుల సంఖ్యపై సందిగ్ధత వీడటం లేదు. శిథిలాల తొలగింపు పూర్తికావొస్తున్నా.. గల్లంతైన వారి ఆచూకీ లభించకపోవడంతో బాధిత కార్మిక కుటుంబాల్లో రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ దుర్ఘటనలో మొత్తం 40 మంది ప్రాణాలు కోల్పోగా.. 9 మంది ఆచూకీ గల్లంతైనట్టు-గా యాజమాన్యం ప్రకటించింది. దుర్ఘటన జరిగిన ప్రాంతంలో శిథిలాల ఏరివేత దాదాపుగా పూర్తికావచ్చింది. అణువణువూ జల్లెడ పట్టినప్పటికీ 9 మంది కార్మికుల జాడలు ఇంకా తెలియడంలేదు. ప్రమాదంలో గల్లంతైన వారి సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని తెలంగాణ రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ- గుర్తించినట్లు- సమాచారం. దీంతో బాధిత కుటు-ంబాల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. ఈ క్రమంలోనే ఐలా భవనంలో బాధిత

మిగతా 2 లో..

# సంపాదకీయం

## కలవరపెడుతున్న ఉద్యోగరంగం !

ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చున్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకుంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమద్దతిలో అభివృద్ది చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ధి కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చన్నది ముందుగా తేల్చుకోవాలి. సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ది కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు. ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు త్వరగా అందుబాటులోకి రావాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు కాకుండా, ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. గంగవరం పోర్టు, పోలవరం ప్రాజెక్ట్, ఫార్మాసిటీల లాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ఘోరాలు జరక్కుండా దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పోయారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను కూడా గుర్తించని కంపెనీలు వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సిగాచీ పరిశ్రమలో జరిగిన దారుణమే ఇందుకు నిదర్శనం. పరిశ్రమలను ప్రోత్సహించి, ఆరోగ్యకర వాతావరణంలో ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఆయా కంపెనీల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని ప్రభుత్వాలు చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. అలాగు భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. ఉద్యోగ,ఉపాధి రంగాలకు పెద్దపీట వేసినప్పుడే స్వయం సమృద్ధి సాధ్యం కాగలదు.

# అబద్దాలలో మోడీ సిద్ధహస్తుడు



మొదటిపేజీ తరువాయి..

కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణకు చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించార న్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. పల్హాం ఘటన తరవాత ఆపరేషన్ సింధూర్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్దాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపూర్ వాసులు భారతీయులు కాదా? అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీలాగా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. ఈాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్దాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు. ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది కాదని నిరూపించ గలరా అని సవాల్ చేశారు.

శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. రైతుల కోసం 18 నెలల్లో రూ.1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు.

# ఆగస్టు 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

షెడ్యూల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగస్టు 15న స్వాతంత్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో వర్షాకాలపు సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశముంది. గతలో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు రెండు భాగాలుగా జరిగాయి. మొదటి సమావేశం జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ కొనసాగింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాల రెండవ భాగం మార్చి 10న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిసింది.

# ఈద్గాను వివాదాస్పద నిర్మాణంగా గుర్తించలేం

మొదటిపేజీ తరువాయి..

మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు కొట్టివేసింది. ఈ మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ హిందువాదులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం ఈ పిటిషన్‌ను కొట్టేసింది. పూర్తి విచారణకు ముందు మసీదును వివాదాస్పద నిర్మాణంగా ప్రకటించడం తుది తీర్పుపై ప్రభావం చూపిస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే ఈ మసీదు వివాదాస్పద నిర్మాణమంటూ మహేందర్ ప్రతాప్ సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ముస్లింలు రాత పూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ముస్లిం పక్షానికి భారీ ఊరట లభించినట్లయింది. ప్రస్తుతం ఈ కేసును సింగిల్ జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం విచారిస్తుంది. ఈ కేసులో హిందువుల వైపు నుంచి ప్రస్తుతం 18 పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

# రోశయ్య అరుదైన రాజకీయ వేత్త

మొదటిపేజీ తరువాయి..

పథకాలకు నిధుల కొరత లేకుండా సర్దుబాటు చేసిన ఘనత రోశయ్య గారిదని అన్నారు. నిండైన తెలుగు తనానికి ప్రతిరూపం రోశయ్య అని,. పంచెకట్టు, భుజంపై పై పంచెతో ఆకట్టుకునే ఆహార్యం రోశయ్యదని అన్నారు. స్వర్గీయ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు, వైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సభా వేదికపై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని ప్రముఖులు సన్మానించారు. .ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషం. గొప్ప రాజకీయ నేతకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులకు నా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు అదేవిధంగా ఈరోజు వారి విగ్రహాన్ని నెలకొల్పి ఆవిష్కరించడం ద్వారా రోశయ్య గారి గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు వారి తెలియజేయడం జరిగిందన్నారు. ఇక వాక్పటిమ, వాగ్ధాటి, చతురతలో రోశయ్య గారితో ఇంకొకరిని పోల్చలేం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గవర్నర్ గా నియామకం అయ్యి బిజెపి ప్రభుత్వంలో కూడా కొనసాగిన అరుదైన వ్యక్తులలో రోశయ్య గారు ఒకరు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు కానీ వ్యక్తిగతంగా అందరికీ ఆజాత శత్రువు రోశయ్య గారని అన్నారు. రోశయ్య గారిది మన తెలంగాణ ప్రాంతం కాకపోయినా వారిని మనం గౌరవించడానికి కారణం మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయం ప్రకారం వారి పెద్దరికానికి గౌరవం ఇవ్వడమేనని అన్నారు.

# గ్రూపులు కడితే సహించబోము

మొదటిపేజీ తరువాయి..

వ్యవహారాల కమిటీ సమావేశమైంది. తొలుత పాశమైలారం ఘటనపై నేతలు సంతాపం తెలిపారు. అనంతరం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలపై చర్చించారు. జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమాలపై సమాలోచనలు చేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన అంశాలపై బయట ఎలాంటి విమర్శలు చేయొద్దని.. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమన్వయం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై సీరియస్ అయ్యారు. నలుగు రైదుగురు గ్రూపులు కడితే భయపడతారు అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను రాహుల్ గాంధీ.. నేను పట్టించుకోమని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులపై మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా మంత్రులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని సీఎం వ్యాఖ్యానించారు. సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ కొత్త, పాత నేతల మధ్య సమన్వయం లేదన్నారు. కొత్తగా వచ్చినవారు పాతవారితో కలిసి వెళ్తే పార్టీ బలం పెరుగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు. ఉప ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కొవాలని దిశానిర్దేశర చేశారు. ఇన్‌చార్జీ మంత్రులు ప్రతి అంశాన్నీ సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశర చేశారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ పదవులు వెంటనే భర్తీ చేయాలన్నారు.

# నిలకడగా కేసీఆర్ ఆరోగ్యం

మొదటిపేజీ తరువాయి..



సోడియం మోతాదు తక్కువగా ఉన్నట్లు- ప్రాథమిక పరీక్షల్లో వెల్లడైంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పేర్కొన్నారు. మరోవైపు, కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. సోమాజీగూడ యశోద ఆస్పత్రి వైద్యులు, అధికారులతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు అత్యుత్తమ చికిత్స అందించాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని.. సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సీఎం ఆకాంక్షించారు. చంద్రశేఖర్ రావును ఆయన కూతురు కవిత పరామర్శించారు. స్వల్ప అనారోగ్యంతో హైదరాబాద్‌లోని సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు కవిత శుక్రవారం వచ్చారు. కవిత ఆస్పత్రికి వెళ్లి కేసీఆర్‌ను పరామర్శించారు. అనంతరం చికిత్స అందిస్తున్న వైద్యులతో ఆమె మాట్లాడారు.

# ఆత్మాభిమానం మాన ఆయుధం

మొదటిపేజీ తరువాయి..

ఎత్తాల్సి వచ్చింది అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆనాటి బ్రిటిష్ పాలకులు ఇక, గిరిజనులపై, వారి భూమి పై ఆంక్షలు విధించారని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గౌరవంగా జీవించుదామని అల్లూరి సీతారామరాజు పిలుపు ఇచ్చారు.. అల్లూరి సీతారామరాజు జీవించిన ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేస్తుందని అన్నారు. జాతి నిర్మాణంలో గిరిజనుల పాత్ర మరువలేనిది.. ఆదివాసీలను సాధారణ జనజీవనంలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉంది.. 50, 000లకు పైగా ఆదివాసీ గ్రూపులను ఏర్పాటు- చేశాం.. మొదటి సారి గిరిజన మహిళను రాష్ట్రపతి చేశాం.. అల్లూరి సీతారామరాజు సంకల్పాన్ని ప్రతి గ్రామం, ఇంటికి తీసుకుని వెళ్దామని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో క్షత్రియ సేవా సమితి భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాజ్‌నాథ్ మాట్లాడారు. గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు అనేక పోరాటాలు చేశారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారితో ఆయన పోరాడారని గుర్తుచేశారు. భారత్ కోసం అల్లూరి సీతారామరాజు లాంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ ఇచ్చింది. అడవి నుంచి విప్లవం పుట్టించి బ్రిటిష్ వారిని గజగజలాడించిన వ్యక్తి అల్లూరి అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో ఆధునిక ఆయుధాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి ఆయన. బానిసత్వంతో కాదు ఆత్మాభిమానంతో బతకాలనేది ఆయన నుంచి మనం నేర్చుకోవాలి. అడవి బిడ్డల కోసం అల్లూరి వీరోచిత పోరాటం చేశారు. ఆయన పుట్టిన గ్రామాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చి దిద్దుతున్నామని అని రాజ్‌నాథ్ అన్నారు. బాలికల చదువు కోసం పాఠశాల ల అభివృద్ధి జరుగుతుంది.. 108 సూర్య నమస్కారాలు కేవలం దేహం దారుధ్యం కోసం కాదు.. మానసిక అభ్యున్నతికి ఉపయోగపడతాయి.. క్రమంగా అడవులు నక్సల్స్ కు అడ్డంగా మారాయి.. ఇప్పుడు నక్సల్స్ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతున్నాయి.. ఆగస్టు 2026లోపే నక్సల్స్ ను తుడిచి పెట్టేస్తాం.. నక్సల్స్ చేతిలో బంధీగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి వేగంగా జరుగుతోంది.. వేగంగా గ్రోత్ కారిడార్ లుగా అభివృద్ధి చెందుతున్నాయి.. కనీసం నెట్వర్క్ లేకపోయేది.. టీ-వీలు, ల్యాప్ టాప్ లు, మొబైల్ టవల్ లు కూడా లేకుండాపోయాయి.. 8 వేల టవర్లను ప్రారంభించేం దుకు సిద్ధం గా ఉన్నాయని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పహెల్గామ్ లో దాడి తరువాత ఆపరేషన్ సింధూర్ తో ధైర్యం, ధర్మం, ఖర్మను పరిచయం చేశామని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పుకొచ్చారు. రామాయణంలో హనుమంతుడు చేసిన పనే ఇప్పుడు మనం చేశాం.. మనల్ని ఎవరు చంపారో వారిని మాత్రమే చంపాం.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే తగిన సమాధానం చెబుతాం.. న్యాయం అందిరికీ సమానంగా దక్కాలి.. హనుమాన్ స్ఫూర్తిగా 'ఆపరేషన్ సిందూర్' కొనసాగిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌తో పాటు- ప్రపంచానికి మనం బలమేంటో చూపించామన్నారు. పాక్ ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశాం తప్ప.. పౌరులను కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు షెకావత్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారం సందర్శించిన సీఎస్ బృందం

మొదటిపేజీ తరువాయి..

పరిశీలించారు. కమిటీకి చైర్మన్‌గా సీఎస్ రామకృష్ణ రావు, సభ్యులుగా రెవెన్యూ, ఇండస్ట్రీ చీఫ్ సెక్రటరీలతో పాటు కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైర్ డీజీ, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఉన్నారు. ఘటనా స్థలిని పరిశీలించిన తర్వాత బాధిత కుటుంబాలతో కమిటీ మాట్లాడింది. సిగాచి యాజమాన్యంతో కూడా మాట్లాడి వివరాలను సేకరించనుంది. ఇక ప్రమాద స్థలిని గురువారం నిపుణుల కమిటీ పరిశీలించిన విషయం తెలిసిందే. సుమారు మూడు నాలుగు గంటల పాటు నిపుణుల కమిటీ విచారించింది. టెక్నికల్ అంశాలపై నిపుణుల కమిటీ నెలరోజుల్లో ప్రభుత్వానికి (÷స్గ÷జీనిణజీనిజీ ఉనీలబి) నివేదిక ఇవ్వనుంది. మరోవైపు ఈ ప్రమాద ఘటనలో మరొకరు మృతి చెందారు. దీంతో సిగాచి ఘటనలో మృతుల సంఖ్య 39కి చేరింది. సిగాచి పరిశ్రమలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భీమ్ రావు అనే వ్యక్తి శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భీరామ్ స్వస్థలం మహారాష్ట్ర. పోస్టుమార్టం అనంతరం భీమ్ రావు మృతదేహాన్ని స్వస్థలానికి పంపించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాద స్థలిలో ఐదవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటనపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదం నుంచి 61 మంది సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. ఈ దుర్ఘటనలో 38 మంది మృతి చెందారని.. అందులో ఇప్పటి వరకు 31 మృతదేహాలను గుర్తించామని వెల్లడించారు.

# వీడని సందిగ్ధత..

మొదటిపేజీ తరువాయి..

కుటుంబాలతో సీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మా పరిస్థితి ఏంటని.. తమవారిపై ఆశలు వదులు కోవాల్సిందే నా అంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆయనను నిలదీశారు. చాలామంది కాలిపోయినట్టు-గా గుర్తించాం. కచ్చితంగా అందరికీ న్యాయం చేస్తామంటూ సీఎస్ హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం బాధితుల కుటు-ంబీకులు కొందరు జిల్లా కలెక్టర్ కాళ్లపై పడి తమకు న్యాయం చేయాలని ప్రాధేయపడ్డారు. గల్లంతైన కార్మికుల మృతదేహాల ఆచూకీ తెలియకపోవడంతో ప్రమాదంలో వారు పూర్తిగా దగ్ధమైనట్లు- సమాచారం. లాకర్ రూంలో లభించిన సెల్ ఫోన్లు కాంట్రాక్టు కార్మికులవేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టు కార్మికుల గురించి యాజమాన్యమూ ఎలాంటి ప్రకటనా చేయలేదు. దీంతో మృతదేహాలు లభ్యం కాకపోతే బాధిత కుటు-ంబాలకు నష్టపరిహారం వచ్చే అవకాశం లేనట్టేనని తెలుస్తోంది. ఈ విషయమై సీఎస్ క్లారిటీ- ఇవ్వకపోవడమే కారణంగా భావిస్తున్నారు. అంతేగాక, ఇప్పటివరకూ ప్రభుత్వం గల్లంతైన కార్మికుల విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు.


**LOST OF DOCUMENTS**

I, **Anjanibai Ardhanoor** W/o. S. Yadagiri, R/o. 6-5-10, Balanagar, HAL Post, Medchal Dist - 500 042.This notice is hereby given to caution the general public that the above said has misplaced, untraceable / lost their original sale deed of Plot No. 575, Kukatpally of Sy. No. 192, 193, 201, 202, 203 & Part of 195, 196 of Kukatpally Village in Balanagar Mandal, Medchal, bearing Doc. No. 3177/1987/B1 registered at SRO - Balanagar from HMT Employees Co-op House Building Society Ltd. A complaint pertaining to lost documents have been registered at Cyberabad Commissionerate Office to obtain certified copies of the above mentioned. The general public are hereby cautioned not to deal with the said lost documents in any manner and any transaction in respect of the above said lost document is void and shall not bind us. If anyone found may handover the documents to the undermentioned.

From:
**Anjanibai Ardhanoor W/o. S. Yadagiri,**
R/o. 6-5-10, Balanagar, HAL Post,
Medchal Dist - 042.
**(M): 9652333964**

# సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్ నగర్ , జూలై 04 ప్రజా జ్యోతి: సమాజంలోని అన్ని వర్గాలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రె అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్.పి.ఎం. క్లబ్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, యూనిట్



హెడ్ ఎ.కె. మిశ్రా లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను తీర్చడంలో సమాజంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంటుందని, సామాజిక సంక్షేమం పట్ల సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం తమ నిబద్ధతను చాటిందని అభినందించారు. అనంతరం 20 మంది దివ్యాంగులకు మోటార్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. పి. ఎం. జనరల్ మేనేజర్లు, విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు

**ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లల అభివృద్ధికి ప్రోత్సాహం**
**ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా ఉండాలన్న ఆలోచనతో**
**టై మరియు బెల్ట్ అందించిన గ్రామస్థులు రామిళ్ల రమేష్, గడమల్ల లత**

కాగజ్ నగర్ రూరల్, జూన్04 (ప్రజాజ్యోతి న్యూస్): కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలంలోని భట్టుపల్లి ప్రాథమిక పాఠశాలలో నేడు 2025-26 విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా తయారుచేయాలన్న ఆలోచనలతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు పడాలి అని తెలియచేస్తూ




గ్రామస్థులైన రామిళ్ళ రమేష్, గడమల్ల లత పాఠశాలలోని 115 మంది పిల్లలకు సరిపడ టై మరియు బెల్ట్ పాఠశాల ప్రదానోపాధ్యాయులుకు ఇప్పించారు. అనంతరం కార్యక్రమం ఏర్పాటు చేసి కాగజ్ నగర్ మండల తహశీల్దార్ మధుకర్, రూరల్ ఎస్సై సందీప్ చేతుల మీదుగా 115 మంది విద్యార్థులకు టై మరియు బెల్ట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ బాస్కర్ల శ్రీనివాస్, గ్రామ యువకులు పర్వతి తిరుపతి, మారిశెట్టి రాజేష్, పాత్రె వర్ష, మల్లీశ్వరి, రమ్యశ్రీ, బెల్క రవి, గడమల్ల రంజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు, సత్యనారాయణ, పుష్పలత, విలాస్ గార్లు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 4 ,( ప్రజాజ్యోతి ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డా. కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో



అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా రోశయ్య సేవలు నిరూపితమైందని, ఒక నిస్వార్థ సేవాభావంతో కూడిన నాయకుడు. పదవులు కోసం కాక, పరిపాలన కోసం జీవించిన మహనీయుడన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి అసాధారణ నాయకుడిగా ఎదిగిన రోశయ్య, స్వచ్ఛత, పరిపాలనలో నిబద్ధతకు గుర్తుగా నిలిచారన్నారు. ఆయన పాలన అనుభవం, ఆర్థిక మేధస్సు, రాజకీయ నైపుణ్యం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు నరసింహ రెడ్డి, రమణ, సరోజ, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పరిశుద్ధ పనులు వర్షాకాలం దృశ్య ప్రత్యేక శ్రద్ధ

ఖానాపూర్ జూలై 4( ప్రజా జ్యోతి ) వర్షాకాలం ఉన్నందున పట్టణంలో ఎలాంటి వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యగా ప్రత్యేకంగా పరిశుద్ధ పనులు ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తెలిపారు ఈ మేరకు శుక్రవారం ముఖ్యమైన రహదారుల్లో గల డ్రైనేజీల్లోంచి మురికి చెత్త చేదారాన్ని జెసిపిలతో



తొలగించారు మురికి కాలువలతో పాటు యుటీ అండర్ టెన్నల్ లో గల చెత్త దుర్గం దాన్ని శుభ్రం చేస్తున్నారు అధిక వర్షాల వల్ల నీరు నిలిచి దోమల వల్ల పట్టణ ప్రజలకు అనారోగ్యం కలిగే ముప్పును ముందుగా గ్రహించే ప్రత్యేకంగా ఈ చర్యలు చేపడుతున్నామని కమిషనర్ సుందర్ సింగ్ అన్నారు ఈ పరిశుభ్రత కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఫిరోజ్ తో పాటు చేతన్ మానాల శంకర్ పరిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో వర్ష వాస్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలి

వాంకిడి, జులై 04(ప్రజాజ్యోతి ): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ఈ నెల 10 నుండి ప్రారంభమయ్యే వర్ష వాస్ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించాలని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్ లు కోరారు.శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఆషాఢ పౌర్ణమి నుండి ప్రారంభమయ్యే వర్ష వాస్ కార్యక్రమ%శీ% అశ్వినీ పౌనమి వరకు కొనసాగుతుందని.అందులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,బుద్ధుని సంబంధించిన



గ్రంథాలను పఠణం చేయాలని,అందులో ఉన్న మర్మాన్ని అర్థం చేసుకోనీ తమ భవిష్యత్తులకు బాటలు వేయాలని కోరారు. వాంకిడి మండల కేంద్రాన్ని జిల్లా ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలాని,వాంకిడి లో ఇప్పటి వరకు 34 వ వర్ష వాస్ కార్యక్రమ%శీ% కొనసాగుతుందని,అదేవిధంగా కమన గ్రామంలో 16వ వర్ష వార్ కోన సాగుతుందని అలాగే జిల్లా లోని మరి కొన్ని గ్రామాల్లో 10,12 సంవత్సరాలుగా వర్ష వాస్ కార్యక్రమ%శీ% కొనసాగుతుందని అన్నారు.ఎక్కడ అయితే ఈ కార్య క్రమం నిర్వహించడం లేదో వారు కార్యక్రమాన్ని ప్రారంభించాలని, అంబేద్కర్,బుద్దని మార్గాన్ని కొనసాగించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్,బుద్ధ సమాజ్ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు,నాయకులు మాజీ ఎంపీటీసీ తూఫాన్,రోషన్,పాండుజి జాడే, ప్రతాప్, అరుణ్,దీపక్, మారుతి,లడ్డు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో కోడిగ్రుడ్లు అందించేందుకు వివరాలు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమురం భీం జిల్లా ప్రతినిధి, జులై 04(ప్రజాజ్యోతి): జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాలు అంగన్వాడీ కేంద్రాలు గురుకుల ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు



గురుకుల, ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు కళాశాలలు, మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలు, మైనార్టీ విద్యాలయాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన కోడిగ్రుడ్లు అందించేందుకు వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి జిల్లా స్థాయి గ్రుడ్ల సేకరణ, కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు ఆదర్శ పాఠశాలలు, కళాశాలలు, మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలు మైనార్టీ విద్యాలయాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన కోడిగ్రుడ్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం మినహాయించి అన్ని విద్యాలయాలకు గ్రుడ్లను సరఫరా చేయడం కోసం అవసరమైన ఈ టెండర్ నిర్వహణ కొరకు జిల్లాలో 6 నెలలు, సంవత్సరానికి ఎంత మేర విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరం ఉంటుందో వివరాలు వెంటనే అందించాలని త్వరలో ఈ టెండర్ ద్వారా సరఫరా చేసే వారిని ఎంపిక చేసి సరసర చేసేందుకు చర్యలు తీసుకోవడం త్రాగునీరు పడకలు స్నానపు గదులు మూత్రశాలలు భవనములోని గదులు సరిపడా ఉన్నాయ

విద్యార్థుల సంఖ్య, ఇతర వివరాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే సమర్పించాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్ అహ్మద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ హుస్సేన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్ ప్రభుత్వ పాఠశాలలు గురుకులాలు, సంక్షేమ కళాశాల ప్రిన్సిపాళ్ళు సమన్వయకర్తలు పాల్గొన్నారు

# రూ.10 తక్కువైనా తరాజు లాక్కుంటున్నాడు..

## వర్షం వస్తే తడుస్తున్నాం అడిగితే డబ్బులిస్తున్నాం! మాకు సౌకర్యాలు ఎందుకు లేవు?

వాంకిడి, జులై 04( ప్రజా జ్యోతి ): వాంకిడి మండల కేంద్రంలోని వర్షం వస్తే తడుస్తున్నాం అడిగితే డబ్బులిస్తున్నాం మాకెందుకు కనీస సౌకర్యాలు లేవు సారు!మేము ఏదైనా



పాపం చేశామా లేదా మీకు అన్యాయం చేశామా లేదా మా రక్తపు బొట్టును మీ పాదాల చెంత అర్పించిన మా సమస్యలు తీరుస్తారా.ఏమని చెప్పుకొవ్వాలి ఎవరికి చెప్పుకోవాలి ఎంతని చెప్పుకోవాలి నొసలు కొట్టుకోవాలా పాదాలు మొక్కలా మీ కాళ్ళ కడికి మీ ఊడిగం చేయాలా ఇలా ఏం చేయాలో చెప్పండి కానీ మాకు సౌకర్యాలు కల్పించండి సారు.రోజులూ పోతున్నాయి.సరే సంవత్సరాలు గడుస్తున్నాయి.సరే సౌకర్యాలు లేనే లేవయో ఏం చేయమంటారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వారసంతలు అధ్వాన్నంగా సమస్యలకు నిలయాలుగా నిలుస్తున్నాయి.ఏళ్ళు గడుస్తున్నా. వాంకిడి మండల వారసంతలో వ్యాపారులకు, వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో గ్రామపంచాతీ, అధికారులు విఫలమవుతున్నారు.వాంకిడి వారసంతలో వ్యాపారులకు షెడ్లు, గద్దెలు నిర్మించకపోవడంతో నేలపైనే వ్యాపారం కొనసాగిస్తున్నారు. అప్పటిమట్టుకు మొరం, ఇసుక పోసి చేతులు దులుపుతున్నారు. అని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ఇక ఇలాంటి పరిస్థితి వర్షాకాలంలోనైతే వ్యాపారులకు, వినియోగాదారులకు నరకాన్ని చూపిస్తుంది. ఎటు చూసినా సంతలో బురద నీరు దర్శనం ఇస్తుంది. జారీ పడితే కాళ్ళు, బొక్కలు విరిగి మంచానికి పరిమితం అయ్యే ప్రమాదము లేక పోలేదని అంటున్నారు వ్యాపారులు. దారులన్నీ బురదమయం కావడంతో అడుగు తీసి అడుగు వేయలేని



దారుణ దుస్థితి నెలకొంటుంది. వారసంతలో కనీస సౌకర్యాలపైన కూడా అధికారులు దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారసంతకు మంచి ఆదాయం చేకూరుతున్నా సౌకర్యాలపై మాత్రం శ్రద్ధ చూపడం లేదని వాపోతున్నారు.జిల్లా లో ఇదొక్కటే మండల పరిస్థితి కాదని జిల్లాలోని మండలాల్లో ఇదే పరిస్థితి అని చెబుతున్నారు.కనీసం తాగునీటి, విక్రయాలు జరపడానికి షెడ్లు, విక్రయదారులే టార్పాలిన్లు ఏర్పాటు చేసుకొని, విక్రయిస్తున్నామంటున్నారు. వేలం పాట దక్కించుకున్న వారు వ్యాపారుల వద్ద రూ.60వరకు వసూలు చేస్తున్నారు. కానీ సదుపాయాలు మాత్రం కల్పించడంలో విఫలం అవుతున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. వాంకిడి వారసంతలో కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, లేక పోవడంతో వినియోగదారులు, వ్యాపారులు అనేక అవస్థలు పడుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కారం కావడం లేదని వ్యాపారులు, కొనుగోలుదారులు ఆరోపించారు. ప్రతి గురువారం సాగే వాంకిడి వారసంతలో ఒక్కో వ్యాపారి వద్ద రూ.60 వసూలు చేస్తూ తమకు గుత్తేదారు రశీదు ఇవ్వడం లేదని వ్యాపారులు ఆరోపించారు. గుత్తేదారు రూ.60 వసూలు చేస్తున్నాడని,రూ.10 తక్కువైనా తరాజు లాక్కుంటున్నాడని తరుచుగా ఆరోపణలు లేకపోలేదు. ఎవరైనా వచ్చారని తెలిస్తేనే తమకు గుత్తేదారు జాగ్రత్తలు తీసుకుని రశీదు ఇస్తారని ఆపై ఇవ్వరని ఇలా సంత సంతకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా దయచూపి అధికారులు స్పందించి తమకు న్యాయం,సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

# రాజా రమేష్ ను విమర్శించే స్థాయి కాంగ్రెసోళ్లకు లేదు

**రెవెళ్లి మహేష్, మాజీ కౌన్సిలర్ చెన్నూరు**

బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ ను కాంగ్రెస్ నాయకులు విమర్శించడాన్ని మాజీ కౌన్సిలర్ రెవెళ్లి




మహేష్ తీవ్రంగా ఖండించారు. వారిని ఉద్దేశిస్తూ చెన్నూరు పట్టణ కేంద్రంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఘాటు వాక్యలు చేశారు. రాజా రమేష్ ను విమర్శించే స్థాయి మంత్రి వివేక్ కు కూడా లేదని మహేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నిస్తున్న కారణంగానే కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా మంత్రి విమర్శలు చేపిస్తున్నాడని, బురదజల్లే కుట్ర చేసినా అడుగడుగునా ప్రజల పక్షాన ప్రశ్నించే నాయకుడు రాజా రమేష్ అని ఆయన పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఊసరవెల్లిలా ఆ పార్టీలోకి మారే సంస్కృతి రాజా రమేష్ కు లేదని, అధికారం కోసం పాకులాడకుండా బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలతో ప్రజల పక్షాన నిలిచే నిస్వార్థ నాయకుడు రాజా రమేష్ అనే విషయాన్ని ఆయనపై విమర్శలు కురిపించే అల్పులు గుర్తించాలని మహేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ నయాబ్, తిరుపతి సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 4 ,( ప్రజాజ్యోతి ): నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని





పురస్కరించుకుని జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల మాట్లాడుతూ రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని స్మరించుకున్నారు.రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు నిలయంగా నిలిచారని, ఆయన సేవా తత్వం, ప్రజలపట్లకలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 76 మొబైల్ ఫోన్లు రికవరీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 4 ,( ప్రజాజ్యోతి ): అనూహ్యంగా,చోరీకి గురైన 76 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అందజేసినట్లు జిల్లా ఎస్పీ జానకి శర్మిల ఒక ప్రకటనలో తెలిపారు . బాధితుల ఫిర్యాదు మేరకు సిఇఐఆర్ పోర్టల్ ను సమర్థవంతంగా




వినియోగించి కేవలం 21 రోజుల్లో 76 ఫోన్లను రికవరీ చేశామన్నారు.వీటి విలువ సుమారుగా 9.12 లక్షలు వుంటుందని వివరించారు. తమ విలువైన వస్తువులను కాపాడుకోవడంలో జాగ్రత్త పడాలని సూచించారు. అనుకోకుండా ఫోను చోరీకి గురైన లేదా పడిపోయినా www.ceir.gov.in లో రిజిష్టరు చేసుకోవాలని అన్నారు .త్వరితగతిన ఫోన్లను రికవరీ చేసిన ఐటీ కోర్ సిబ్బందిని ఆమే అభినందించారు .

# షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

– ఐదు లక్షల ఆస్తి నష్టం





మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 04 (ప్రజా జ్యోతి): విద్యుత్ ఘాతంతో గుడిసెదగ్ధమై, కాడెద్దులు,కోళ్లు సజీవ దహనమైన సంఘటన ఊట్కూర్ మండలంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలం పెద్దపోర్ల గ్రామంలో పాపలి లచ్చప్ప అనే రైతు తన పొలం దగ్గర ఏర్పాటు చేసుకున్న రేకుల గుడిసెలో ప్రతిరోజు మాదిరిగా తన కాడెద్దులనుకట్టేసి, కోళ్లను ఇనుప జాలి లో ఉంచి శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా, అప్పటికే ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో భారీ మంటలు చెలరేగి రేకుల గుడిసె పూర్తిగా కాలి బూడిదయింది. అర్ధరాత్రి ప్రమాదవశాత్తు జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల గుడిసెలో ఉన్న 2 లక్షలు విలువచేసే రెండు కాడెద్దులు,60 నాటు కోళ్లు సజీవ దహనం అవడంతో పొలం వద్దకు వచ్చి చూసిన రైతు కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో గుడిసెలో ఉన్న రెండు కాడెద్దుల తో పాటు కోళ్లు,బైక్, గడ్డి వాము, పంటలకు వాడే రసాయనిక మందులు,లక్ష రూపాయల ఎరువుల బస్తాలు మంటల్లో దగ్ధమవడంతో మొత్తం 5 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు రైతు వాపోయాడు. ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో లచ్చన్న పొలం వద్దకు చేరుకొని సానుభూతి వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి పశు వైద్య శాఖ వీఎస్ఏ ఆంజనేయులు లైన్ మెన్ అంజి వెళ్లి పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదించారు. ఆర్థికంగా రైతుకు 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిలిందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గద్వాల జిల్లా గ్రంథాలయని పట్టించుకోని సెక్రెటరీ

– బాత్రూమ్స్, లెట్రిన్ రూమ్స్ సరిగాలేవు – సతమవుతామవుతున్న పాఠకులు
– పట్టించుకోని గ్రంథాలయ సెక్రెటరీ
– తక్షణమే గ్రంథాలయ సెక్రెటరీ పైన చర్యలు తీసుకొని తొలగించాలి
– బిఆర్ఎస్ వి జిల్లా కో–ఆర్డినేటర్ కురువ పల్లయ్య



గద్వాల (ప్రజా జ్యోతి) జులై 04: శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో సమస్యలతో సతమతమవుతున్న పాఠకులు చేస్తున్న నిరసన కార్యక్రమం నకు హాజరై మద్దత్తు తెలిపారు.బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూజిల్లా గ్రంథాలయ సెక్రటరీ నెలకు రెండు మూడు సార్లు వస్తున్నారని ఇక్కడ చాలా రోజుల నుంచి బాత్రూమ్స్,లెట్రిన్ రూమ్స్ నుండి విపరీతమైన దుర్వసన వస్తుంది అని, ఎన్నిసార్లు విన్నవించిన కూడాపట్టించుకోవడంలేదని, ఈ వాసనకు ఇక్కడ కూర్చోలేక పోతున్నామని పాఠకులు ఆవేదన చెందడం బాధాకరమని అన్నారు.గ్రంథాలయ సెక్రటరీ కనీసం గ్రంథాలయంను పరిశుభ్రంగా ఉంచడం లేదని,వెంటిలేటర్స్ సరిగా లేవని,కూర్చున్న కుర్చీలు దుమ్ముతో కూడి శుభ్రం చేసే పరిస్థితి లేదని, త్రాగడానికి వాటర్ సరిగా పెట్టడం లేదని అన్నారు. అదేవిధంగా మంత్లీ మ్యాగజైన్స్ కానీ గ్రంథాలయంకు సంబంధించిన మెటీరియల్స్ కానీ తీసుకురావడం లేదని పాఠకులు వాపోతున్నారని అన్నారు.కింది సాయి ఉద్యోగస్తులకు సెక్రటరీ సరైన సమయంలో జీతాలు చేయలేక వారి నుంచి లంచాలు ఆశిస్తున్నారని కొంతమంది వాపోతున్నారని అన్నారు.అదేవిధంగా సెక్రటరీ మీద చైర్మన్, చైర్మన్ మీద సెక్రటరీ ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటున్నారు తప్ప ఇక్కడ సమస్యలను సాల్వ్ చేసే పరిస్థితి లేకపోవడం దౌర్భాగ పరిస్థితి అన్నాను అన్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రంథాలయాలను గాలికి వదిలేసి నిరుద్యోగులను చదువుకునే పరిస్థితి లేకుండా చేయడం దుర్మార్గం.అన్ని జిల్లాలలో గ్రంథాలయ భవనాలు ఉంటే మన జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రంథాలయ భవనం మధ్యలోనే ఆపివేయడం దురదృష్టకరమన్నారు. ఇక్కడ ఉన్న పాలకులకు ఈ గ్రంథాలయం పైన చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మండలాల్లో ఉన్నటువంటి గ్రంథాలయ పరిస్థితి చాలా దారుణం అక్కడ పట్టించుకునే పరిస్థితి లేదు. మండలంలో పనిచేసిన ఉద్యోగస్తులు కూడా జిల్లా కేంద్రంలో ఉంటూ జీతాలు తీసుకోవడం వారి పైన చర్యలు తీసుకోకపోవడం వీటన్నింటికీ మూల కారకుడు గ్రంథాలయ సెక్రెటరీ నిర్లక్ష్యమే కాబట్టి జిల్లా కలెక్టర్ తక్షణమే గ్రంథాల సెక్రెటరీ తొలగించి రెగ్యులర్ సెక్రెటరీ నియమించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కి దృష్టికి తీసుకెళ్తామని డిమాండ్ చేశారు.

# గున్మక్ల గ్రామంలో ప్రధానమంత్రి ఇంటెన్సిఫేడ్ టిబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం





ధన్వాడ ప్రతినిధి, జులై 04 (ప్రజా జ్యోతి): ప్రధానమంత్రి ఇంటెన్సిఫెడ్ టిబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాంను శుక్రవారం ధన్వాడ మండలం గున్ముక్ల గ్రామంలో మరికల్ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గున్ముక్ల గ్రామంలో 11 మందిని పరీక్షించి టెస్టులు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరీటి కుమార్, సూపర్వైజర్ చెన్నకేశవులు, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, గీత, మంజుల, మంజుశ్రీ ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణ, ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ మండల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై04: నారాయణపేట జిల్లా మద్దూరు మండలానికి అవసరమైన అభివృద్ధి పనులపై అధికారులు తగు ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. శుక్రవారం వి సి. హాల్లో మద్దూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై ప్రణాళికతో అధికారులతో సమీక్ష నిర్వహించారు. డ్రైనేజీ త్రాగునీటి సరఫరా స్కీం రూ .19 కోట్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డంపింగ్ యార్డ్ రూ. 6. 41 కోట్లు రోడ్లు 35 కోట్లు ఫేస్ 1, ఫేస్2 45 కోట్లు వైకుంఠధామం 3. 65 కోట్లు, ఇండోర్ స్టేడియం 7.67 కోట్లు కమర్షియల్ కాంప్లెక్స్ ఆడిటోరియం మినీ స్టేడియం పార్క్ కమ్యూనిటీ హాల్ శాదిఖాన తదితర వాటికి ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు.ఇన్ఫ్రాస్ట్రక్చరల్ డెవలప్మెంట్ వర్క్స్ క్రింద మద్దూర్ మున్సిపాలిటీ లో మొత్తం 340.07 కోట్ల ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ఈ. ఈ విజయభాస్కర్ రెడ్డి డి. ఈ. మల్లేష్ కమిషనర్ శ్రీకాంత్ ఏఈ మహేష్, యన్. సి. పి. ఈ.కన్సల్టెన్సీ వారు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ పాడు గ్రామంలో టీచర్ల కొరత

– ఉపాధ్యాయులను కేటాయించల్లి అంటూ ఎంఈఓ, డీఈవో, అడిషనల్ కలెక్టర్‌కి వినతి





గద్వాల (ప్రజా జ్యోతి) జులై 04:ధరూర్ మండలం అల్వాల్ పాడు గ్రామము ఎం,పీ,హెచ్,ఎస్ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నందున తగిన ఉపాధ్యాయులను కేటాయించాలని గ్రామ పెద్దలు,పిల్లల తల్లిదండ్రులు స్థానిక పాఠశాలలో ధరూర్ మండలం ఎం,ఈ,ఓ కి గద్వాల జిల్లా డీఈవో కి అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అల్వాల్ పాడు గ్రామం పెద్దలు అందజేయడం జరిగినది.

# సమ్మెను జయప్రదం చేయండి..



దేవరకద్ర జులై 4 ప్రజా జ్యోతి ఈనెల9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కార్మికుల కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కృష్ణయ్య కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులు కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకొని పెట్టుబడి దారులకు ప్రయోజనం చేకూరాలని కార్మికులు పోరాటం చేసి సాధించు కున్న 29రకాల చట్టాలను రద్దు చేసి 4కొడ్స్ గా విభజన చేసి అమలు చేయాలని అనుకుంటుంది దీనికి వ్య తి రేకంగంగా అన్ని కేంద్ర కార్మికసంఘాలు సమ్మె కు పిలుపు నిచ్చాయి అందులో భాగంగా భవననిర్మాణ కార్మికుల కు నష్టం చేసే సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే వివిధ రకాల ఆర్థిక సహాయాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వచ్చుస్తున్నది దీనికి నిరసన గా మేము కూడా సమ్మెలో పాల్గొంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. వేణుగోపాల్. భవన నిర్మాణ కార్మికసంఘము నాయకులు బద్రి రాజు )ప్రభాకర్ ఆశన్న ఆంజనేయులు హన్మంతు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ..





దేవరకద్ర జులై 4 ప్రజా జ్యోతి నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకై పిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి భూమి పూజ చేశారు. తదుపరి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లా షెడ్యూల్ కులాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నుశిత

– మర్యాదపూర్వకంగా కలిసిన
దళిత జర్నలిస్టుల ఫోరం వఅధ్యక్షుడు, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు



గద్వాల (ప్రజా జ్యోతి) జులై 04: జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో షెడ్యూల్ కులాల కార్యాలయంలో ఈడి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నుశిత ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దళిత రాష్ట్ర పోరం వ్యవస్థాపకుడు కాషాపోగు జాన్.పి,వై,ఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,మనపురం రాముడు కలిసి జిల్లాలో షెడ్యూల్ కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరిస్తూ అదేవిధంగా జిల్లాలో ఎస్సీ,బిసి మైనార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఈడి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. త్వరగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి యువ వికాసం నిధులు అందజేయాలని కోరడం జరిగింది.

# ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై04: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో దివంగత రోశయ్య 92వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పలువురు ముఖ్యమంత్రుల వద్ద ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ప్రజలు మర్చిపోలేదని, అనంతరం ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డీపీఆర్ఓ రషీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, కలెక్టరేట్ ఉద్యోగులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేట కలెక్టరేట్‌లో దొడ్డి కొమరయ్య వర్ధంతి



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై04: నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై కొమరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటం చేసిన మహా నీయుడు కొమరయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. వో. జయసుధ, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, డీపీఆర్ఓ రషీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధతో ఆంజనేయస్వామికి అభిషేకాలు



దేవరకద్ర జులై 4 ప్రజా జ్యోతి దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న సుందరాకాండ పారాయణం ముగింపు సందర్భంగా శుక్రవారం భక్తి శ్రద్ధతో ఆర్యవైశ్య సంఘం నాయకులు సభ్యులు మహిళలు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరణ చేసి తదుపరి తమలపాకులతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మహిళలు అర్చకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో భాగంగా విస్తృతంగా వాహనాలు తనిఖీలు

రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్





గద్వాల (ప్రజా జ్యోతి) జులై 04: గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ ఎస్ఐ సి,హెచ్,శ్రీకాంత్ వారి సిబ్బంది నేరాల నియంత్రణలో భాగంగా గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో నేరాల నియంత్రణలో భాగంగా వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా రూరల్ ఎస్సై సి,హెచ్,శ్రీకాంత్ తో పాటు ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీను సిబ్బంది ఉన్నారు.

# శాకంబరి అవతారంలో వాసవి మాత..





దేవరకద్ర జులై 4 ప్రజా జ్యోతి మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాడ మాసంలో రెండవ శుక్రవారం సందర్భంగా అమ్మవారు శాఖంబరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల కూరగాయలకుసంబంధించి అమ్మవారిని శాకంబరి అవతారంలో తీర్చిదిద్దారు. అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం మహిళలు భక్తి శ్రద్ధతో పూజలు చేసి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు నిరంతర ప్రక్రియగా ప్రజల్లో అవగాహన కల్పించాలి

ఆత్మకూరు, జులై 04 (ప్రజాజ్యోతి):
ఓటరు నమోదు నిరంతర ప్రక్రియగా ప్రజల్లో అవగాహన కల్పించాలి పరకాల ఆర్డీవో నారాయణ తెలిపారు. శుక్రవారం జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులతో ఎన్నికల విధులు, నిబంధనలపై పూర్తి స్థాయి అవగాహనతో ఉండాలని శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు





మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆత్మకూర్, దామెర మండలాల బూత్ లెవల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సహాయ ఎన్నికల అధికారి మరియు ఆత్మకూరు తహశీల్దార్ యన్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో డాక్టర్. కె. నారాయణ మాట్లాడుతూ.. ఓటరు నమోదు, తొలగింపులు, బదిలీ, మార్పులు, చేర్పులకు సంబంధించి వినియోగించే ఫారాలపై వాటిని మాస్టర్ ట్రేనర్ల ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా తొలగింపుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని మరియు ఓటరు నమోదు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్న విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విదంగా బిఎల్ ఓ లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ (ఎన్నికలు) సూర్య ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ (ఎన్నికలు) ఛద్రయ్య, మరియు ఆత్మకూర్, దామెర మండలాల డిప్యూటీ తహశీల్దార్లు భాస్కరమూర్తి, యూసుఫ్ ఖురేషి, సూపర్ వైజర్లు మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారికంగా రోశయ్య జయంతి వేడుకలు

## మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్

తొర్రూరు, జులై 4 ( ప్రజా జ్యోతి )
తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోశయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రోశయ్య జన్మదిన



వేడుకలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టారని ఘనత కొనిజేటి రోశయ్య దక్కుతుందని అన్నారు. తమిళనాడు గవర్నర్గా కూడా ఆయన సేవలందించారని గుర్తుకు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ కట్టస్వామి, రాజయ్య,వార్డ్ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి

రఘునాథపల్లి, జులై 4 ( ప్రజాజ్యోతి)
రఘునాథపల్లి మండల సిపిఎం ఆఫీస్ ముందు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన భూస్వాముల అణిచివేత, అరాచకాలు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు,పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం. దొడ్డి కొమురయ్య ఒక సాధారణ గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన యువకుడని నిజాం పాలనలో భూస్వాములు దొరలు రైతులను కూలీలను దోపిడీ చేస్తూ వెట్టిచాకిరి అన్యాయమైన పన్నులతో అణిచివేస్తూన సందర్భంలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతులు కమ్యూనిస్టు నాయకులు అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారనీ విసునూరు రామచంద్ర రెడ్డి తల్లి జానకమ్మ కోసం రైతులను వెట్టిచాకిరి కోసం వృత్తిదారులను చిత్రహింసలను తట్టుకోలేక 1946 జూలై 4న శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపట్టారని. సమ్మె డిమాండ్ల నినాదాలతో కదులుతున్న ర్యాలీ గడి ముందుకు రాగానే దేశ్ముకు రామచంద్రారెడ్డి గుండాలు గడి గోడల పై నుండి కాల్పులు జరిపి గుండాల తుపాకీ గుళ్ళకు ఎదురొడ్డి కొమురయ్య నేలకొరిగాడని కొమురయ్య పోరాటం కేవలం భూమికోసం మాత్రమే కాదని సామాజిక సమానత్వం.వెట్టిచాకిరి నిర్మూలన కోసం కులవర్గ వివక్షాలు సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని మతోన్మాదం పడగవిప్పి బుసలు కొడుతుందని. దళితులు. ఆదివాసులు. మైనార్టీలు.మహిళలు ఇతర అణగారిన తరగతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాల హక్కుల కోసం కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, కడారి ఐలయ్య, కాసాని పుల్లయ్య, నామాల యాదగిరి, పొదల లవ కుమార్, గోపగోని వెంకటేశ్వర్లు, వెంకటయ్య, నరసింహులు, మరియు కాంగ్రెస్ నాయకులు రచ్చ సోమనాదం తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

## జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య

## జిఎంపిఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి

తొర్రూరు , జులై 4 ( ప్రజా జ్యోతి )
తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం గొల్ల కురుమలే కాకుండా సబ్బండ వర్గాల ప్రజలు కృషి చేయాలని, దొడ్డి కొమురయ్య ఉద్యమస్ఫూర్తితో గొల్ల కురుమ యువత తమ హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీ.ఎం.పీ.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం సీనియర్ నాయకులు బొమ్మనబోయిన వెంకన్నలు పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమ్మనబోయిన యాకయ్య, బొమ్మనబోయిన వెంకన్నలు సంయుక్తంగా మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య అమరత్వం తెలంగాణ సాయుధ పోరాటానికి మరింత ఉద్యమాన్ని రగిలించిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో ఓ గొల్ల కురుమ యువ నాయకుడు దొడ్డి కొమరయ్య ముందు నడిచి అమరత్వం పొందడం మన గొల్ల కురుమల అందరికీ గర్వకారణమని, ఆయన బాటలో పయనిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఒక గొల్ల కురుమలకే కాకుండా దొడ్డి కొమరయ్య తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు ఆయన అమరత్వం బాసటగా నిలిచిందని, అణగారిన వర్గాల కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం భూమి బుక్కి పేద ప్రజల



విముక్తి కోసం అమరుడయ్యాడని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, నూకల హరీష్, జిఎంపిఎస్ తొర్రూరు మండల కార్యదర్శి మద్దెల రాజు, ఉపాధ్యక్షులు సర్వి నగరాజు, ఎర్రం రాజు, సహాయ కార్యదర్శి పెద్దబోయిన కుమార్, గిరిజన సంఘం నాయకులు భీమా నాయక్, బహుజన సామాజిక కార్యకర్త మాలోత్ సురేష్ బాబు, ఎస్సీ సామాజిక కార్యకర్త, జర్నలిస్టు వెల్తూరి పూర్ణచందర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, జర్నలిస్టు పున్నం సారయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కొండ వెంకన్న, వృత్తి ప్రజా, కుల గొల్ల కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్ది మోడల్ స్కూల్లో ఇంకుడు గుంతని ప్రారంభించిన జనగామ జిల్లా విద్యాధికారి భోజన్న

రఘునాథపల్లి, జులై 4( ప్రజాజ్యోతి)
రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామం లోని మోడల్ స్కూల్ ని ఈరోజు ఉదయం జనగామ జిల్లా విద్యాధికారి భోజన సందర్శించారు. మార్నింగ్ అసెంబ్లీలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యా దదాతి వినయం, విద్యతో పాటు వినయం వినయం కూడా ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని తద్వారా జీవితంలో ఎదగడానికి అది ఉపయోగపడుతుందని చెప్పారు.



తదుపరి ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. ఆ తరువాత పదవ తరగతిలో ఉపాధ్యాయుల బోధన ను పరిశీలించారు. ఆ తరువాత పాఠశాలలో ఇంకుడు గుంత ఉండాల్సిన ప్రాముఖ్యతను వివరించి, ఒక ఇంకుడు గుంతను పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, మల్లెం శ్రీధర్, కట్టా రాజు, రవి, శ్రీను, జయశ్రీ, విజయ, శశి కుమారి, పార్వతి, సౌజన్య ప్రియ, పిఈటిలు రాజయ్య, వాసుదేవు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి:
జూలై 04, (ప్రజా జ్యోతి).
కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గది ని పరిశీలించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిని గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల గురించిన వివరాలను తహసీల్దార్ భావు సింగ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐలతో రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్ధార్ ప్రణయ్ కుమార్, ఆర్ఐలు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

# లంబాడా భాష మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి..!

సంగెం,జూలై04(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడి భాష మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ఎంపీలు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన అన్నారు.లంబాడి భాష ఆరె భాష ఎరుకలి భాష కేరళ సింగమలై భాష కావాలని దేశంలో ఉన్న రాష్ట్రాలలో కార్యకర్తలు నాయకులు గ్రామాలలో ఉన్న ప్రజలు భాషా లిపి రైటర్ సాంబా నాయక్ ను కోరారని తెలిపారు.అదేవిధంగా ఎవరైతే ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాజీనామా చేసి మళ్ళీ ఎలక్షన్లలో నిలబడితే లంబాడి భాష మాట్లాడే వారు అధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆయన తెలిపారు.అదేవిధంగా గ్రామాలలో ఉన్న లంబాడీ బాష ఎరుకలి బాషా అరేబాషా మాట్లాడే ప్రజలు వారి వారి స్థానాలలో వారినే నిలబెట్టి గెలిపించటంలో నాయక్ పార్టీ ముందుంటదని తెలిపారు



# రెండు లారీలు ఢీ.. ముగ్గురు సజీవ దహనం

మరిపెడ,జూలై04(ప్రజాజ్యోతి)



పొట్టకూటి కోసం లారీలు నడిపి జీవనం సాగిస్తున్న ముగ్గురుడ్రైవర్లు సజీవ దహనమైన ఘటన మరిపెడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం విజయవాడ నుంచి చేపల దానతో గుజరాత్ వెళుతున్న లారీ,కరీంనగర్ నుంచి మచిలీపట్నం గ్రానైట్ తరలిస్తున్న లారీ శుక్రవారం తెల్లవారుజామున ఎల్లంపేట స్టేజి శివారు ఎదురెదురుగా ఢీ కొన్నాయి.దీంతో ఒక్కసారిగా చెలరేగిన మంటల్లో ముగ్గురు డ్రైవర్లుసజీవ దహనం అయ్యారు. గుజరాత్ వెళుతున్న లారీ డ్రైవర్లు సర్వన్ రామ్(23),బర్కత్ ఖాన్ (23) వర్ధన్నపేట కు చెందిన బానోతు గణేష్ సజీవ దహనమయ్యారు.సమాచారం అందుకున్న మరిపెడ మహబూబాబాద్ ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. రెండు లారీల క్యాబిన్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి.మరిపెడ సీఐ రాజ్ కుమార్ సిబ్బందితో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా పరిసర ప్రాంతాలు ఆందోళనకు గురయ్యారు.



# స్వాగత్ కుటుంబానికి ఎప్పటికీ అండగా ఉంటా..!

సంగెం,జూలై04(ప్రజాజ్యోతి):
బీజేపీ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎప్పటికి అండగా ఉండి ఆదుకుంటానని ఎవరూ కూడా అధైర్యపడొద్దని బీజేపీ పార్టీ రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గ నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రానికి చెందిన బీజేపీ పార్టీ సంగెం 214 పోలింగ్ బూత్ అధ్యక్షులు స్వాగత్,అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే కాగా..డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం చేసి అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దామెఱ ప్పుల చంద్రమౌళి(సి.యం),జిల్లా నాయకులు బాసాని సోమరాజు,గొర్ల కాపారుల సంఘం అధ్యక్షులు జక్క చేరాలు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్,పవన్ సాయి,నాయకులు,బెజంకి రాజు,, హనుమకొండ స్వామి,దాసరి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసే నాయకుడు ఎర్రబెల్లి

వరంగల్, రాయపర్తి, జూలై 4 ప్రజా జ్యోతి.
నిరంతర ప్రజా సేవకుడు,నిస్వార్థ నాయకుడు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు గూబ అశోక్ అన్నారు. శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్



రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వృద్ధులకు, ప్రయాణికులకు బిర్యానీ ప్యాకెట్స్, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం ఎర్రబెల్లి దయాకర్ రావు అని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను ఆదుకోవడం ఎర్రబెల్లి నైజం అని తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, పార్టీ యూత్ నాయకులు చెడుపాక కుమార్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, మండల శ్రీధర్, సుమన్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీరు నిల్వ ఉండకుండా చూడండి

- పంచాయితీ రాజ్ అధికారికి పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త

మహాముత్తారం,జూలై 4. ప్రజాజ్యోతి:
యమాన్ పల్లి చౌరస్తాలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద డ్రైనేజీ కాలువ లేక ఇండ్లల్లో నుండి వచ్చే మురికి నీరు మొత్తం రోడ్డుపైకి వచ్చి బురదమయంగా మారడంతో రాకపోకలకు కాస్త ఇబ్బందిగా మారితుంది.రోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో క్రిమికీటకాలు చేరి వ్యాధులు రావడానికి ఆస్కారం ఉంది.దీని వలన ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని గమనించిన సామాజిక సేవ యూత్ అధ్యకుడు రత్నం లక్ష్మణ స్వామి శుక్రవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పిర్యాధుకు స్పందించిన పంచాయితీ రాజ్ అధికారీ యామన్ పల్లి గ్రామ కార్యదర్శి ఇంతియాజ్ కు సమస్య పరిష్కరించాలని సూచించినట్లు వారు తెలిపారు.

## ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు

తుంగతుర్తి, జులై 4, (ప్రజా జ్యోతి):
ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య మహాసభ



మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్యులు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి గా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణ త, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్, ఈగ లక్ష్మయ్య, గోపారం సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మా శెట్టి వెంకన్న, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి, బుద్ధ వీరన్న, తల్లాడ శ్రీనివాస్, ఓరుగంటి అశోక్, ఓరుగంటి సుభాష్ ,విజయ్ ,వెంకట నరసయ్య తల్లాడ బిక్షం, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చేతి ఆహారం అమృతంతో సమానం

నడిగూడెం, జులై 4 ,ప్రజా జ్యోతి:
నడిగూడెం మండలం తెల్లబెల్లి గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు పేరెంటింగ్ వాల్యూ గుడ్ ఫుడ్ అనే అంశాలపై ఇంపాక్ట్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత విద్యార్థులకి అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. ఆరోగ్యంగా ఉండాలంటే అమ్మ చేతి ఆహారం తీసుకోవాలని మసాలా ఫుడ్ జంక్ ఫుడ్ కేక్ పిజ్జాలు ఇలాంటివి తినకూడదని వివరంగా కథలు రూపంలో



పిల్లలకి అర్థమయ్యే విధంగా వివరించారు. దానితోపాటు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు వారిని గౌరవించాలని మన భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడతారని స్కూల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలి ఉన్నత స్థితికి ఎదగాలంటే ఉపాధ్యాయులు ఎంతగానో శ్రమించి విద్యార్థులకు బోధిస్తారు కాబట్టి మనము తల్లిదండ్రులని గురువులను గౌరవించాలని పిల్లలకు అర్థమయ్యే విధంగా కథల రూపంలో వివరించారు. నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉ ంటున్నారు అంటే మంచి ఆహారంతో ఆరోగ్యంగా ఉండాలి పెద్దలను గౌరవించాలి సమాజానికి దేశానికి ఉపయోగపడే పౌరులుగా తయారు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెకండరీ గ్రేడ్ టీచర్స్ స్వరూప టీచర్, ఝాన్సీ గారు మాట్లాడుతూ ఇలాంటి ట్రైనర్స్ విద్యార్థులలో మార్పు తీసుకొచ్చే విధంగా ముందు ముందు ఎన్నో రకాల క్లాసులు కండక్ట్ చేయాలని చెప్పడం జరిగింది.

## సిపిఐ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య అమరజీవి 79వ వర్ధంతి

ఆలేరు, జూలై 4(ప్రజా జ్యోతి):
అమరజీవి దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ ఆఫీసులో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి అర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ



అమరజీవి దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య, జమీందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా తొలితరం అమరవీరుడిగా చరిత్రలో నిలిచారు. భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం ఆయుధం ఎత్తిన పోరాట యోధుడు కామ్రేడ్ కొమురయ్య. ఒక చేతిలో జెండా, మరొక చేతిలో గన్నుతో రజాకాలను తెల్లగొట్టిన సాహస వీరుడు. ఈ చరిత్రను రాబోయే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ఈ-%ఘుఎ% రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొడ్డు ఆంజనేయులు, ఆలేటి పూలమ్మ, తుమ్మల నాగమణి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

అనంతగిరి, జులై 4( ప్రజా జ్యోతి):
అనంతగిరి మండలం పాలవరం ప్రాథమిక పాఠశాలలో కోదాడ గ్రామస్తుడైన కందిమల్ల సునీల్ సంధ్య , వారి తాత అమ్మమ్మ లు అయిన దారం నీలకంఠం నాగలక్ష్మి జ్ఞాపకార్థంగా పిల్లలకు స్కూల్ బ్యాగులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాస్ రావు , త్రిపురారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ దొంగరి లక్ష్మి నరసయ్య , పాలారం ప్రధానోపాధ్యాయురాలు సీతామాలక్ష్మి , ఉపాధ్యాయులు కనక తార , గోపి , మీరావలి , మస్తాన్ , దనమ్మ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అధిక వడ్డీ, లక్కీడ్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ శరత్ చంద్రా పవార్

### లక్కీ స్కీమ్ ల పేరిట కోట్లు కొల్లగొట్టిన కేసులో నిందితుల అరెస్టు

### 70లక్షల విలువైన సొత్తు స్వాదీనం

మిర్యాలగూడ, జులై 04,(ప్రజాజ్యోతి):
ప్రజల అమాయకత్వం, బలహీనత ఆసరా చేసుకుని అధిక వడ్డీలు చెల్లిస్తామంటూ, లక్కీ డ్రా పేరిట విలువైన బహుమతులు అందిస్తామంటూ మాయ మాటలు చెప్పే కేటుగాళ్లపట్ల అప్రమత్తంగా ఉ ండాలన్నారు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్. మిర్యాలగూడ పట్టణంలో లక్కీ స్కీముల పేరిట కోట్లు కొల్లగొట్టిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. శుక్రవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను ఎస్పీవెల్లడించారు. అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కొమ్ము రమేష్, కొమ్ము కోటేశ్వరరావు లు మిర్యాలగూడ పట్టణంలోని హౌ సింగ్ బోర్డ్ కాలనీ, చింతపల్లిలోఉ ంటున్నారు.దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బచ్చలకూరి శ్రీను తో కలిసి అమాయకుల నుండి కోట్లు కొల్లగొట్టేందుకు పథకం వేశారు. దానిలో భాగంగా పట్టణంలోని హౌ సింగ్ బోర్డ్ కాలనీలో ఆర్ కె ఎంటర్ప్రైజెస్ పేరిట మల్టీ లెవెల్ సంస్థను ఏర్పాటు చేసి, లక్కీ డ్రా స్కీమును ప్రారంభిం చారు. కారు, బంగారం అంటూ విలువైన వస్తువులను ఆశ చూపుతూ,కమిషన్ ఆశ చూపి పెద్ద ఎత్తున ఏజెంట్లను ఏర్పాటు



చేసుకొని, అదృష్టం ఉంటే డ్రా మీదే అంటూ రకరకాల బ్రోచర్లతో ఊదరగొడుతూ 2143 మంది సభ్యుల నుండి ఒక్కొక్కరి వద్ద నెలకు 1000 రూపాయల చొప్పున 15 నెలల పాటు సుమారు కోటి 85 లక్షల 79 వేల రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు. సభ్యులకు నమ్మకం కలిగేలా వసూలు చేసిన సొమ్ములో సుమారు 50 లక్షల మేర బహుమతులు ఇస్తూ, మిగిలిన సొమ్ముతో ఇల్లు, ప్లాట్లు, ఫంక్షన్ హాల్ కొనుగులు చేసి, కార్లలో తిరుగుతూ విలాసవంతమైన జీవితం గడిపేందుకు పథకం వేశారు. జనవరిలోనే స్కీం కాలపరిమితి



ముగిసినప్పటికీ ప్రకటించిన బహుమతులు అందజేయకపోవడంతోపాటు, ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకుని ముఖం చాటేయడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పెద్ద ఎత్తున వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకుని ఫిర్యాదు చేశారన్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు విచారణ చేపట్టి శుక్రవారం నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద 6,55,500 నగదు, రెండు బైకులు, మోసం చేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన రెండు ఓపెన్ ప్లాట్లు, ఇంటి దస్తావేజులు, సొంత గ్రామంలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ కు సంబంధించిన దస్తావేజులు, ఫర్నిచర్, ల్యాప్టాప్, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు 70 లక్షలు ఉంటుందని తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు,సి ఐ సిహెచ్ మోతీరామ్, ఎస్సై ఏ. సైదిరెడ్డి, కానిస్టేబుల్ ఎన్ శ్రీను, జి నరసింహ, ఏం సైదులు, బి వీరబాబు ఎస్కే తమీజుద్దీన్, ఆర్ సైదులు, డి ప్రసాద్ లను ఎస్పీప్రత్యేకంగాఅభినందించారు.

ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తం గా ఉ ండాలి :- ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడు తూ ఆర్థిక నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధిక వడ్డీలు ఆశ చూపి, లక్కీ స్కీముల పేరిట విలువైన బహుమతులను ఎరగా చూపి కోట్లు కొల్లగొట్టే నిందితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కమిషన్లకు ఆశలో పడి ఇలాంటి అక్రమ సంస్థల్లో పని చేసే ఏజెంట్లు కూడా నేరస్తులు అవుతారని వారు కూడా జాగ్రత్తగా ఉండాలని కోరారు. లక్కీ స్కీములు పట్ల అప్రమత్తంగా ఉ ండాలని ఎవరైనా అలాంటివి కొనసాగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు.

## ఆలేరు సిపిఐ ఎంఎల్ కార్యాలయంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

ఆలేరు, జూలై 4(ప్రజా జ్యోతి):
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రతీక అయిన అమరజీవి కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి విప్లవ జోహార్లు తెలిపారు.
వర్ధంతి సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ లు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కులమతాలకు అతీతంగా సాగిన విప్లవ ఉద్యమం. దున్నేవారికే భూమి అన్న రణనినాదంతో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడారు. మూడు వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్న పోరాట చరిత్రను విస్మరించకూడదు అన్నారు. బీజేపీ పాలనపై మాట్లాడుతూఈ పోరాట చరిత్రపై అవగాహన లేకుండా, మతాల ఆధారంగా దాన్ని చిత్రీకరించే బీజేపీ ప్రయత్నం చరిత్రను వక్రీకరించడమే. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం



ప్రజాస్వామ్యాన్ని నీరుగార్చి, దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతోంది. మోడీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు, సంక్షేమం పక్కనపెట్టబడి, మావోయిస్టుల పేరిట ఆదివాసీలను ఎన్కౌంటర్లు చేయడమే వారి ముఖ్య లక్ష్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, ఉపాధ్యక్షులు చిర్బోయిన రాజయ్య, పీడబ్ల్యూవో జిల్లా అధ్యక్షులు ఆర్. సీత, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు పద్మశ్రీ సుదర్శన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన సివిల్ సప్లై డైరెక్టర్

తుంగతుర్తి:(తిరుమలగిరి), జులై 4, (ప్రజా జ్యోతి):
ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి సభా స్థలాన్ని సివిల్ సప్లై డైరెక్టర్ ముజామిల్ ఖాన్ శు క్రవారం పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... సభ



పనులను త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకు తెలిపారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీవో వేణు మాధవరావు, తాసిల్దార్ హరిప్రసాద్ , . తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూతబడిన పాఠశాల పునః ప్రారంభం

నాంపల్లి, జులై ,04(ప్రజా జ్యోతి):
మండలంలోని ఫకీర్ పురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు లేక మూత బడింది. ఈ విద్యా సంవత్సరం మండల విద్యాశాఖాధికారి కె. మల్లిఖార్జునరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యం. శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు




హిమామ్, రామదాసు, సీఆర్పీ ఈదయ్య, గ్రామస్థుల సహకారంతో పాఠశాలను పునః ప్రారంభించారు. నూతనంగా పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్య అందుతుందని, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రెండు జతల పాఠశాల యూనిఫామ్స్ ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందనీ, రుచికరమైన నాణ్యత కలిగిన మధ్యాహ్న భోజనం, రాగి జావ , మూడు రోజులు ఉ డకబెట్టినా గుడ్లు విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. కావున గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ఫకీర్ పురం గ్రామస్తులను, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

## హైదరాబాద్ కు భారీగా తరలిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు

నిడమనూరు,జులై 04(ప్రజాజ్యోతి):
హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్



రెడ్డి ఆదేశాల మేరకు నిడమనూరు మండలం నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ముఖ్య కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పీసీసీ డెడికేటెడ్ ముంగి శివ మారయ్య , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి ,అడ్వకేట్ సత్యనారాయణ, పోలేరవి , చెరక శ్రీను, మోసాల శ్రీను,రూపని కృష్ణయ్య ,మహమ్మద్ జానీ భాష ,సిరిశాల యాదగిరి ,పద్మనాభం, మర్రి మల్లయ్య, వెంకటేశ్వర్లు, మేరెడ్డి వెంకట్ రెడ్డి ,కట్టా వెంకట్ రెడ్డి ,శివ, సైదాచారి ,లక్ష్మయ్య , పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలునాటి వాటిని పరిరక్షించాలి

### -మొక్కలు నాటిన కెనరా బ్యాంక్ మేనేజర్, ఆఫీసర్

హుజూర్‌నగర్, జూలై 04 (ప్రజా జ్యోతి):
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కెనరా బ్యాంక్ మేనేజర్ బాలాజీ, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా హుజూర్ నగర్‌లో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాటి వాటిని సంరక్షించినప్పుడే అవి చెట్లుగా మారి పర్యావరణాన్ని పరిరక్షిస్తాయని అన్నారు. చెట్ల పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఆఫీసర్ రామ్‌లాల్, క్యాషియర్ రామ్మోహన్, బ్యాంక్, మున్సిపల్ సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీపై గ్రామసభ


అనంతగిరి,జులై 4(ప్రజా జ్యోతి):
అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో శుక్రవారం రోజున 2024 మరియు 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై మరియు కూలీల వేతనాల చెల్లింపులు పనుల నాణ్యత, పనివద్ద సౌకర్యాలు పలుఅంశాలపై సామాజిక తనిఖీ 2025 జూన్ 30 నుండి 2025 జులై 4 వరకు తనిఖీ బృందం వారు చేసిన ఆడిట్ పై గ్రామసభనిర్వహించినారు. ఇట్టి సభకు గ్రామ



పంచాయితీ కార్యదర్శి జి కవిత అధ్యక్షత వహించారు. డి ఆర్ పి రేచల్ ఇట్టి తనిఖీలో గుర్తించిన అంశాలను చదివి వినిపించి సంభందిత అధికారులతో వివరణ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఏ పి ఓ గోదేశి శ్రీనివాసరావు,టిఏ శ్రీలక్ష్మి,పంచాయితీ కార్యదర్శులు %ూఎ% మౌలానా, అక్షయ్ తేజ,ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్ మరియు వి ఎస్ ఏ లు,మేట్లు, కొల్లు సుబ్బారావ,దాసరి రమాదేవి మరియు కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి: ఏఈఓ మహేష్

కోదాడ రూరల్, జూలై 4(ప్రజాజ్యోతి):
కోదాడ మండల పరిధిలోని రైతులందరు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని చిమిర్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మట్టపల్లి మహేష్ తెలిపారు. శుక్రవారం కూచిపూడి తండ లోని గ్రామ పంచాయతి లో తండ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవడం వలన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తో పాటు పీఎం కిసాన్, పంటలభీమా, సబ్సిడీ పథకాలు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని పొందవచ్చని తెలిపారు. కార్యక్రమం లో హాజీ నాయక్, లక్య నాయక్ మరియు తండ రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సంక్షేమంలో రాజీ పడొద్దు

మిర్యాలగూడ, జులై 04,(ప్రజాజ్యోతి): విద్యార్థుల సంక్షేమం కోసం ప్రిన్సిపాల్ లు కృషి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై 13 అంశాలతో కూడిన ప్రశ్నావళితో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న మెనూ మెనూపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల బెడ్స్ ను, టాయిలెట్స్ ను పరిశీలించారు. నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్నందున విపరీతంగా దోమలు వస్తాయని వాటి బారిన పడకుండా విద్యార్థులకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల విద్యాధికారి లావూరి బాలు, ప్రిన్సిపాల్ లు ఉ మాదేవి, కృష్ణ నాయక్ లు ఉన్నారు.



# జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పర్యటన

## భూభారతి, ఇందిరమ్మ గృహాలు, పాఠశాలల తనిఖీ







**రాజంపేట జూలై 4 (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ శుక్రవారం రాజంపేట మండలంలో పర్యటించి, భూభారతి దరఖాస్తుల పరిశీలన, ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు, పాఠశాలల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లిభూభారతి దరఖాస్తుల పరిశీలన: ఆరేపల్లి గ్రామంలో రైతులు ప్రవీణ్, దిలీప్ కుమార్ పంట భూముల్లో భూభారతి రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన 1642 దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూవిస్తీర్ణంలో తేడాల సవరణ కోసం సమీప రైతులతో చర్చించి, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని తహసిల్దార్ జానకికి ఆదేశించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం: తలమడ్ల గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులు బోయిన శ్యామల, సుధాకర్ దంపతులతో మాట్లాడారు. ఇసుక, మొరం సరఫరా వివరాలు తెలుసుకొని, బేస్మెంట్ పూర్తయిన వెంటనే పిల్లర్స్, స్లాబ్ వేయాలని సూచించారు. సోమవారం నాటికి బేస్మెంట్ పనులకు నిధులు జమ అవుతాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హౌసింగ్ ఏఈ రాము, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రఘురాంలను ఇసుక, మొరం సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. లిపాఠశాలల తనిఖీలు: జిల్లా పరిషత్ హైస్కూల్, మండల ప్రజాపరిషత్ ప్రైమరీ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్, విద్యార్థుల బోధన స్థాయిని పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో గణిత సమస్యలు సాల్వ్ చేయించి, 9వ తరగతి విద్యార్థిని ఉట్ల ఉషశ్రీ ఫిజిక్స్‌లో చూపిన ప్రతిభను అభినందించారు. ఇంగ్లీష్ రీడింగ్ సామర్థ్యాన్ని పరీక్షించి, యూనిఫామ్‌లు ధరించాలని సూచించారు. సికింద్రాబాద్ రోటరీ క్లబ్ అందించిన 30 రీడింగ్ టేబుల్స్‌ను ప్రారంభించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రైమరీ స్కూల్ కిచెన్ షెడ్ మరమ్మతులకు రూ.50,000 మంజూరు చేస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణలను ఆదేశించారు. కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో జ్యోతి, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రఘురాం, మండల విద్యాధికారి పూర్ణచందర్, జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ బిక్షపతి, హౌసింగ్ పిడి తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట ఎస్ఐ పుష్ప రాజ్ బదిలీ: ప్రజల నుంచి వీడ్కోలు




**రాజంపేట జులై 4 (ప్రజా జ్యోతి)** రాజంపేట పోలీస్ స్టేషన్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పుష్ప రాజ్ శుక్రవారం నాడు సదాశివ నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలను శ్రద్ధగా పరిష్కరించి, అందరి మన్ననలు పొందిన ఆయన బదిలీ పట్ల స్థానికులు బాధ వ్యక్తం చేశారు. పుష్ప రాజ్ తన విధుల్లో నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి, రాజంపేట మండల ప్రజలకు సుపరిచితుడిగా మారారు. ఆయన బదిలీ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో స్థానికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్ప రాజ్ మాట్లాడుతూ, రాజంపేటలో నా విధుల సమయంలో సహకరించిన మండల ప్రెస్ మిత్రులు, ప్రజలకు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇక్కడి అనుభవాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి, అని భావోద్వేగంతో పేర్కొన్నారు. స్థానికులు ఆయన సేవలను కొనియాడుతూ, సదాశివ నగర్‌లోనూ ఆయన తమ సేవలను అదే ఉత్సాహంతో కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక పోలీస్ సిబ్బంది నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్‌లో జరుగుతున్న సమావేశలకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**కమ్మర్ పల్లి జులై 4,ప్రజా జ్యోతి.** హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామ శాఖ అధ్యక్షుల సమావేశం కు బయలుదేరిన కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకేట్ రవి, పాలేపు నర్సయ్య, గణేష్ గౌడ్,ప్రదీప్, రవీందర్ లు పాల్గొన్నారు.



# రైతులను మోసం చేసిన సీడ్స్ వ్యాపారి



**ముప్కాల్, జులై 4 (ప్రజాజ్యోతి)** ముప్కాల్ మండలం లోని రెంజర్ల గ్రామంలో రైతులు పండించిన సజ్జ పంటకు క్వింటాలుకు (6400) చొప్పున రైతుల దగ్గర గడ్డం రాజేశ్వర్, అనే సీడ్ యజమాని ఒప్పందం చేసుకున్నాడు అయితే మే నెల లో అకాల వర్షం పడటం వలన సజ్జ గింజలు నలుపు రంగు వచ్చాయని రైతుల దగ్గర నుండి పంట కొనుగోలు చేయడానికి నిరాకరిస్తుండటంతో రైతులు సీడ్ యజమాని ఇంటి ముందర బైఠాయించారు. డబ్బులు చెల్లించని యెడల కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని రైతు లు తెలిపారు. మాకు ఒప్పందం చేసుకున్న ప్రకారం డబ్బులు చెల్లించాలని సీడ్స్ వ్యాపారి ఇంటి ముందు ధర్నా కొనసాగించారు. చెల్లించని ఎడల కార్యచరణ ప్రకటిస్తామని రైతులు అన్నారు.

# షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

**మోపాల్ ప్రజాజ్యోతి జులై 04:** నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కేంద్రంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మోపాల ఎస్ఐ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంసి స్కూల్, ఓ ప్రైవేట్ పాఠశాలలు షీ టీం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్త న లేదా ఎవరైనా వేధించు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లు కానీ అది చేయాలని కోరారు. ఆటో డ్రైవర్ ప్రయాణం చేసిన తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వకూడదు. ఇచ్చినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సైబర్ నేరగాళ్లు మీ అకౌంట్లో డబ్బులు హోల్ అయ్యాయని ఓటిపి నంబర్ చెప్పాలని. ఎవరైనా ఓటిపి నంబర్ అడుగుతే ఎవరు నెంబర్ కి కాల్ చేయాలని ఆయన కోరారు. చిన్నపిల్లలు డ్రగ్స్ తీసుకోకూడదు. ఎవరైనా మీ ప్రాంతంలో డ్రగ్స్ తీసుకున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. సిగరెట్, మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమతులు ఎవరైనా పరిసర ప్రాంతాల్లో జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. స్రవంతి రేఖ రాణి శ్రీకాంత్ షీ టీం,పవన్ కుమార్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ రజిత, ఫౌండేషన్ మహేష్, సంచు కుమార్ నిహారిక, అమూల్, శ్రీనివాస్ పవన్ స్వరూప, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.




# బిచ్కుంద మున్సిపల్ కమిషనర్‌కి మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీస్




**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 04** బిచ్కుంద మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బిచ్కుంద టౌన్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బిచ్కుంద మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటున్నామని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో కమిషనర్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సురేష్ గొండ పాల్గొని మాట్లాడుతూ.... మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని. పిఎఫ్ఈఎస్ఐ. సౌకర్యం కల్పించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. ప్రతి నెల ఐదవ తేదీలోపు వేతనాలు చెల్లించాలని కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సురేష్ గొండ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు. భూమయ్య, ప్రధాన కార్యదర్శి రాజు, కార్మికులు సాయిలు,సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# సెంచరీ అడ్మిషన్లు దాటిన దేవునిపల్లి ఉన్నత పాఠశాల





**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జులై 4:** కామారెడ్డి పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 2025-26లో 100 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. డీఈవో రాజు వందో అడ్మిషన్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ గంగాకిషన్ ను, ఉపాధ్యాయ బృందం పని తీరును డీఈవో అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఆయన అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవునిపల్లి మాజీ ప్రజా ప్రతినిధులు నిట్టు వెంకట్రావు,పోలీసు కృష్ణాజీ రావు, కాసర్ల స్వామి,పెద్దోళ్ల రజినీకాంత్ రావు, కాసర్ల రవీందర్, ద్యావరి నరేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జంగం శ్రీశైలం, సాయిలు, రాజు ప్రభులింగం, భవాని,మానస,దత్త శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సమ్మేళనంలో పాల్గొన్న నాయకులు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జులై 05** బిబిపేట్ మండలం కు చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరబాద్ లో ఏర్పాటు చేసిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సమ్మేళనంకు ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల సమ్మేళనంకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ నేతృత్వంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్కు బయలుదేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుతారి రమేష్ సీనియర్ నాయకులు భూమా గౌడ్ మహమ్మద్ సలీం తోట రమేష్ తోట నరసింహులు మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు మల్లు గారి మహేష్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నాగపూర్‌లో డ్రైడే

**కమ్మర్ పల్లి. జులై 4,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామము లో శుక్రవారం రోజున డ్రై డే కార్యక్రమం నిర్వహిం చిన్నట్లు గ్రామ కార్యదర్శి %ఎ%. సంధ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రామం వున్నా మురికి కాల్వ శుభ్రం గురించి వివరించారు. కమ్మర్ పల్లి పీహెచ్ %ఎతీ%. నరసింహ స్వామి పాల్గొని దోమల నివారణకు కాల్వలలో ఆయిల్ బాల్ వేయాలని. సీజనల్ వ్యాధులు రాకుండా ఎవరి ఇంట్లో వారే జాగ్రత్త లు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సిబ్బంది ఆశలు, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు



# ఇందల్వాయి సొసైటీలో యూరియా కొరత లేదు



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి సొసైటీ లో యూరియా కొరతలేదని ఈ విధంగా నడుస్తున్నాయని ఏవో పర్యవేక్షించారు అలాగే రైతులకి అవసరం మేర యూరియా వాడుకోవాలని, మోతదు కి మించి యూరియా వాడకూడదని వివరంచడం జరిగింది. రైతులకు యూరియా అందుబాటులో ఉంచడానికి గాను మండలంలోని రెండు సొసైటీలు ప్రైవేట్ డీలర్స్ ద్వారా యూరియా కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగింది. ఇందల్వాయి మండలంలో యూరియాను రైతులకు అందించడం జరుగుతుంది. మండలానికి రావలసిన యూరియా దఫళ వారీగా జిల్లా నుంచి సొసైటీలకు తీసుకురావడం జరుగుతుంది. ఇప్పటివరకు సొసైటీ ప్రైవేట్ డీలర్స్ ద్వారా 950 మెట్రిక్ టన్స్ యూరియా రైతులకు అందించడం జరిగింది. ప్రతిరోజు మూడు నుంచి నాలుగు లారీలు యూరియా మండలానికి తీసుకురావడం జరుగుతుంది. రైతులు యూరియా విషయంలో ఎలాంటి ఆందోళన చెందావద్దు. ఈపాస్ మెషిన్ ద్వారానే యూరియా అమ్మకాలు చేయాలని అదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ రవి శ్రీకాంత్ సభ్యులు రైతులు పాల్గొన్నారు

# శుభ్రతను పాటించాలని ఇంటింటికి వెళ్లి చెప్పిన పంచాయతీ సెక్రటరీలు



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా తీర్మానపల్లి గ్రామపంచాయతీల పరిధిలో ప్రతి ఇంటింటికి తిరిగి ఫ్రైడే గ్రైడేను పాటించాలని ఏఎన్ఎం శారద భానుప్రియ ఆశ వర్కర్ జ్యోతి వారికి వివరించి చెప్పడమైనది మీ ఇంటి చుట్టూ పిచ్చి మొక్కలు చెత్త చెదారం లాంటివి ఉంచుకోరాదని గ్రామపంచాయతీ సెక్రటరీ సింగోటం చెప్పడమైనది మీ తొట్టిలలో నీళ్లు నిలువ ఉంచరాదని శారదా చెప్పడమైనది విష జ్వరాలు రాకుండా చూసుకోవాలని ఆమె అన్నారు అనంతరం ఆశ వర్కర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు మీరు సహకరించాలని వారికి మీ సమస్యలు చెప్పాలని భానుప్రియ అన్నారు ప్రతి ఇంటికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పారాసెటమాల్ టాబ్లెట్స్ ఇతర ఏ సమస్యలున్నా ఆశ వర్కర్లకు తెలుపాలని ఆమె అన్నారు మీ మీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి శుభ్రతను పాటించాలని వారికి చెప్పాలని శారద అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ జ్యోతి ప్రమీల ప్రియాంక పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే రోశయ్య జయంతి వేడుకలు



**నిజామాబాద్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను జరిపారు. రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. , అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, డి వై ఎస్ %శీ% పవన్ కుమార్, ఇతర అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి జూలై 4** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఇతర అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు వర్ధంతి వేడుకలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి: ఎంపీడీఓ





**కమ్మర్ పల్లి జులై 4.ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణపు వేగాన్ని పెంచాలని కమ్మర్పల్లి ఎంపీడీవో రాజ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాగపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు తక్షణ ఆర్థిక వేసులుబాటు కొరకు ఐకెపి ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా నాగపూర్ గ్రామంలో ఐకెపి ద్వారా 17 మంది లబ్ధిదారులకు 19 లక్షల రూపాయల రుణం మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. కాగా ఇందులోంచి నలుగురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి కోసం ఐకెపి నుంచి రుణం తీసుకొని కూడా గత 20 రోజులుగా వారి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించలేదని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని అన్నారు. వెంటనే సంబంధిత లబ్ధిదారులు ఐకెపి ద్వారా తీసుకున్న రుణంతో పునాది నిర్మాణాన్ని చేపట్టాలని పునాదినిర్మానం పూర్తి కాగానే రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు నిధులను సంబంధిత లబ్ధిదారు ఖాతాకు జమ చేయడం జరుగుతుందనరు. మరింత మంది లబ్ధిదారులకు రుణాలు ఇవ్వడానికి ఐకెపి శాఖ వారు సిద్ధంగా ఉన్నామని ఏపిఎం కుంట గంగాధర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను సహకారం చేయడానికి రు. ఐదు లక్షలు మంజూరు చేస్తున్నందున అందుకు చేయూతగా ఐకెపి ద్వారా అదనపు రుణం 50 వెళ నుంచి ఒక లక్ష వరకు మంజూరు చేయడం జరుగుతుందని ఇట్టి రుణాన్ని సులభ వాయిదాలలో తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగపూర్ పంచాయతీ కార్యదర్శి సంధ్య ఐకెపిసిసి నవీన్ వివోఏ సుభాష్ కారోబార్ మరియు ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన సబ్ కలెక్టర్: వికాస్ మహాతో

**రెంజల్, జులై 04(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని తాడ్ బిలోలి గ్రామంలో శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ఇందిరమ్మ ఇళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు తాడ్ బిలొలి గ్రామంలో 47 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా 17 లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముచ్చటించారు. ఇందిరమ్మ ఇండ్లను పక్కాగా నాణ్యతతో నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ళను గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి సకాలంలో బిల్లులు అందే విధముగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మిగిలిన లబ్ధిదారులు త్వరలో నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడ్ బిలోలి గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.



# గౌరారంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

– పేదింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం – భూంరెడ్డి హనుమంత రెడ్డి



ప్రజా జ్యోతి గజ్వేల్ జులై 4: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా వర్గల్ మండలం గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత రెడ్డి మాట్లాడుతూ పేదింటికల నెరవేర్చడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు తొమ్మిది రోజుల్లో 70 లక్షల 11వేల 984 మంది రైతులకు రైతుబంధు 9000 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. 18 నెలల్లో వ్యవసాయానికి ఒక లక్ష ఐదువేల రెండువందల అరవై ఆరు కోట్లు ఖర్చుచేసిన ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు దేశంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదటగా ప్రవేశపెట్టిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, జయాల వేణుగోపాల్, తాళ్ల భాను గౌడ్, గుండు నరసింహులు, పూదరి శ్రీనివాస్ గౌడ్, పూదరి యాదగిరి గౌడ్, బోరక రవి నాయకులు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దేశం మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తోంది



సిద్ధిపేటబీ( ప్రజా జ్యోతి) భారతదేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా చూస్తున్నారు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సభ విజయవంతం చేసేందుకు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి భారీ వాహనాల్లో నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఏ వర్గానికి ప్రభుత్వాలు న్యాయం చేయకపోవడంతో విసిగిపోయి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనించి విసుగు చెందుతున్నారు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు ఆలోచిస్తున్నారు అని అన్నారు. రాష్ట్రంలో త్వరలోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పరిపాలనలో పటిమ కలిగిన నాయకుడు రోశయ్య

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు





మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 04 : మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోశయ్య చిత్రపటానికి పూల మాలా వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కల్మష రాజకీయ జీవితాన్ని స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో 16 సార్లు బడ్జట్ ను ప్రవేశపెట్టారని అందులో వరుసగా 7 సార్లు ప్రవేశపెట్టారని ఇది దేశంలోనే రికార్డు అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత రోశయ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు . తన పదవీకాలంలో, రాష్ట్రానికి రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడానికి ఉన్నతమైన కృషి చేశారని అన్నారు. ఆయన సేవా తత్వం, ప్రజలపట్ల కలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్ మహేందర్ మరియు సైబర్ క్రైమ్ డియస్పీ. సుభాష్ చంద్ర బోస్ , ఏఆర్ డియస్పీ రంగనాయక్ మరియు ఆర్ఐ లు రామకృష్ణ , శైలేందర్ మరియు ఏఓ శ్రీమతి మని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య

– జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య



సంగారెడ్డి , జూలై 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- భూమికోసం,భుక్తి కోసం , వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి నెలకొరిగిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి నెలకొరిగిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. శుక్రవారం శ్రీ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డి పల్లి చౌరస్తా కి సమీపమలోవున్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ , జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్నీ అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు . తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చిన వారే దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని, తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అనిపేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. వీరుల గాధలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో వీరుల జయంతి, వర్ధంతిలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ... దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ ఆ రోజులలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమి భుక్తికోసం సాయుధ పోరాటం చేసి అమరుడు అయినాడని, ఆయన పోరాటానికి నిజాం సైతం వెనుక వెనుకడిగేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి జగదీష్ , వెనుకబడిన తరగతుల సంఘం రాష్ట్రఉప అధ్యక్షుడు శ్రీ డి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ , జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్, జిల్లా కార్యదర్శులు, సుధాకర్ గౌడ్ పాండురంగం, కొండల్ సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితర కుల నాయకులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ డిక్లరేషన్ అమలు చెసి ఎస్సీలకు ఇచ్చిన హమిలను

# నేరవేర్చాలని ఎఐసిసి నేత ఖర్గేకు డిబిఎఫ్ లేఖ

– డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ జులై 4 ప్రజా జ్యోతి ఎఐసిసి అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే విడుదల చేసిన చేవెళ్ల ఎస్సి,ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని,రాష్ట్రంలోని దళితుల సమస్యలు పరిష్కరించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ ఎన్నికల హమిలను నేరవర్చాలని హైద్రబాద్ కు వచ్చిన ఖర్గే కు డిబిఎఫ్ బహిరంగ లేఖను విడుదల చేసింది.ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ ఖర్గె సమక్షంలో ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు ఖర్గే చోరవ చూపాలన్నారు.చెవెళ్ల ఎస్సి,ఎస్టీ డిక్లరేషన్ లో ప్రతి ఎస్సీ కుటుంబానికి 12 లక్షలను అందజెసెందుకు అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని అమలు చేయడం లేదన్నారు.మూడు ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు చేసి-(మాదిగ, మాల, ఇతర ఎస్సీ ఉపకులాల)కు కొత్తగా 3 ఎస్సీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్‌కు రూ.750 కోట్ల నిధుల మంజూరు చేస్తామని,అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనే హామిని నేరవేర్చాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఆర్థికంగా ఇబ్బందులు వపడుతున్న పేదలు ఇండ్లను నిర్మించుకొలేక పోతున్నందున అడ్వాన్స్ ఇవ్వాలని కొరారు..గతంలో అనేక పధకాల అమలుకు ప్రభుత్వాలు నిధులను అడ్వాన్స్ గా ఇచ్చారన్నారు.కనుక మానవత దృక్పధంతో దళితుల సొంత ఇంటి కళ నేరవెరడానికి అడ్వాన్స్ గా నిధులు ఇవ్వాలని కోరుతున్నాం.రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 26,2025 నాడు ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిబంధనల ప్రకారం భూమిలేని,ఉపాధి హామీ పనిలో 20 రొజులు పనిచేసిన వారికి ఈ పథకం వర్థిస్తదని మార్గదర్శకాలలో చెప్పి మెదటి విడుతగా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 5,19,191 మంది లబ్దిదారులను గుర్తించారన్నారు.విరిలో మెదటి విడతలో బాగంగా 83,887 మంది కూలీలకు 6 వేల చొప్పున చెల్లించారని,మిగిత కూలీలను చెల్లించి పథకం స్ఫూర్తిని కాపాడాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలు బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యార్థులకు చెల్లించాల్సిన దాదాపు 200 కోట్లు ఫీజు బకాయిలు చెల్లించకపొవడంతో ఎస్సీ విద్యార్థులు నరకయాతన పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 180 ప్రవెట్ పాఠశాలలో బెస్ట్ అవలెబుల్ ఉచిత విద్యా పథకం కింద ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు దే స్కాలర్,రెసిడెన్షియల్ లో 26 వేల కు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని. ఫిజు బకాయిలు చెల్లించకపొవడంతో పాఠశాలలో విద్యార్థులు చదివే పరిస్థితిలెకుండా పొయిందన్నారు.అద్దె అద్దె భవనాలలో నడుస్తున్న గురుకుల పాఠశాలలో బిల్లును చెల్లించకపోవడంతో పాఠశాలకు తాళం వేస్తున్నారని. దీనివలన ఎస్సి,ఎస్టి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.రాష్ట్రంలోని దళిత విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం.సంక్షేమ హస్టళ్ళలో కనీస సదుపాయాలు పెంపొందించాలన్నారు.ప్రభుత్వ విద్యకు బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విద్యానిధి పథకానికి,పెండింగ్ ఫిజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయాలన్నారు.ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులను దళితుల అభివృద్ధి కి ఖర్చు చేయాలన్నారు.ఎస్సీ, ఎస్టి అత్యాచారా బాధితులకు నష్టపరిహారం చెల్లించి,పునరావాసం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రపప్పుతో అల్లూరి చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

– యువతకు స్ఫూర్తి ప్రధాత అల్లూరి సీతారామరాజే
– గత 30 సంవత్సరాలనుండి ఎన్నో రకాల చిత్రాలను ఆవిష్కరించారు



గజ్వేల్ ప్రజాజ్యోతి జూలై 04: అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని వినూతనంగా ఎర్రపప్పును ఉపయోగించి అత్య అద్భుతంగా అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో గురువారం నాడు ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాద గుండెల్లో వణుకు పుట్టించిన మన్యం విప్లవ వీరుడు యువతకు స్ఫూర్తి ప్రదాత తెలుగు తేజం అల్లూరి అన్నారు. గత 30 సంవత్సరాలనుండి ఎన్నో రకాల చిత్రాలను ఎన్నో చిటరించానని తెలిపారు.

# లక్ష్యం ఏకాగ్రతతో చదువుకుంటూ ముందుకు వెళ్లాలి

– అపరిచితుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి – సోషల్ మీడియాకు డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

– రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య






రాయపోల్, జూలై 04 ప్రజా జ్యోతి : విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దని సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత బాగుంటుందని. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతీ ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలనిసామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వెల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రామచంద్ర రెడ్డి, అనాజీపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ నిర్మల కుమారి ఉపాధ్యాయులు హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ కుమార్ కానిస్టేబుల్ స్వామి ,ప్రశాంత్ , ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది

– డివైఎస్ఓ వెంకట నర్సయ్య





సిద్దిపేట ప్రజాజ్యోతి : శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుందని సిద్దిపేట జిల్లా డి వై ఎస్ ఓ వెంకట నర్సయ్య, సిద్దిపేట స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయిరాం అన్నారు. సిద్దిపేట జిల్లా జూనియర్ గర్ల్స్ ఫుట్బాల్ టీం సెలక్షన్ కార్యక్రమన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చొరవతో సిద్దిపేట జిల్లా కేంద్రం స్పోర్ట్స్ హబ్ గా మారిందన్నారు. అద్భుతమైన క్రీడామిధనలను ఏర్పాటు చేశారని వాటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెద్ద పెద్ద క్రీడాకారులను మనం సన్మానం చేయడం కాదు ఇక్కడి నుండే పెద్ద క్రీడాకారులుగా ఎదుగాలని సూచించారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షంచారు.

**క్రీడాకారిణికి ఘన సన్మానం**

తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ స్థాయి ప్రాబబుల్స్ కి ఎంపిక అయినా సిద్దిపేట ఫుట్బాల్ క్లబ్ ఫుట్బాల్ ప్లేయర్ చైతన్య శ్రీ ని డి వై ఎస్ ఓ వెంకట నర్సయ్య, స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయిరాం, సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ తరుపున ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ చైతన్య శ్రీ ఇండియన్ ఫుట్బాల్ టీం జెర్సీ ధరించాలని ఆకాంక్షించారు. సిద్దిపేట ఫుట్బాల్ కోచ్ అక్బర్ నవాబ్ మాట్లాడుతూ సిద్దిపేట నుండి జాతీయ స్థాయికి ఎదిగిన చైతన్య శ్రీ కి అభినందనలు తెలిపారు. చిన్నప్పటినుండి ఫుట్బాల్ అంటే అమితమైన ప్రేమను చూపించిందని అన్నారు. కష్టపడి ఇష్టంగా సాధించిందని అన్నారు. తనకు ఫుట్బాల్ నేర్పిన కోచ్ గా గర్వపడుతున్నని తెలిపారు. టీం ఇండియా తరుపున కూడా తాను అదాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నా రు.

**సిద్దిపేట జిల్లా జూనియర్ గర్ల్స్ ఫుట్బాల్ టీం ఎంపిక పూర్తి**

సిద్దిపేట జిల్లా జూనియర్ గర్ల్స్ ఫుట్బాల్ టీం ఎంపిక పూర్తయ్యిందని సిద్దిపేట సెలక్షన్ కమిటీ సభ్యులు అక్బర్ నవాబ్, నర్సింములు తెలిపారు. శుక్రవారం సిద్దిపేట ఫుట్బాల్ గ్రాస్ గ్రౌండ్ లొ నిర్వహించిన సెలక్షన్స్ లొ జిల్లా వ్యాప్తంగా 35 మంది ఫుట్బాల్ క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఫుట్బాల్ ప్లేయర్స్ లొ స్టామినా, బాల్ టచ్,రన్నింగ్, షూటింగ్, పాసింగ్ కో ఆర్డినేషన్ లాంటి విభాగల్లో వారి సమర్థతను పరిశీలించి 20 మంది క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. ఈ నెల 8 నుండి ఆదిలాబాద్ లొ జరిగే రాష్ట్ర స్థాయి టీం ఎంపికలో వీరు పాల్గొనరని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్, జాయింట్ సెక్రటరీ సాజిద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

పరిగి, జూలై 04 (ప్రజాజ్యోతి) :
పరిగి పట్టణంలోని పాలసీతలీకరణ కేంద్రంలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) పూడూరు మండల అధ్యక్షులు దేవనోనిగూడెం వెంకటయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, లంబాడి హక్కుల



పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ లు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిరంతరం నిజాం తోపాటు దొరలు, భూస్వాములతో పోరాటం చేసి దున్నేవాడిదే భూమి అంటూ నినాదంతో ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన మహాయోధుడని అన్నారు. యువతకు ఆదర్శప్రాయుడు అతని ఆశయ సాధనకై యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. నిజాం రాజు, దేశముక్ విసునూరు రామచంద్రారెడ్డి దొర గుండాల తుపాకీ తూటాలకు నేలరాలిన అరుణతార, భయం ఎందుకు తెలంగాణ విప్లవంలో చెరగని ముద్ర వేసుకున్న విప్లవోద్యమకారుడైన వారి ఆశయ సాధన కోసం అందరూ ఐక్యమత్యంగా పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, రఘురాం, అంబేద్కర్ సంఘం నాయకులు సాలేటి వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఎల్బీ స్టేడియం

యాలాల్ జులై 4 (ప్రజా జ్యోతి
ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సారధ్యంలో ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకి యాలాల మండలం కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. రూల్ ఇంచార్జిలు యాలాల మండల్ కాంగ్రెస్ పి ఐ సి సి చైర్మన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి,యాలాల, జక్కపల్లి ముకుందాపూర్ లక్ష్మాపూర్ బెన్నూరకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి కాంగ్రెస్



కార్యకర్త ఒక సైనికుడిలా అనునిత్యం పార్టీ విజయానికి పాటుపడడంలో ముందుంటారన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను విజయపథంలో నడిపిస్తామన్నారు. యాలాల మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షుడు అమ్మతప్ప హనుమంతు ముదిరాజ్ డైరెక్టర్ మొగులప్ప నర్సిరెడ్డి ముకుందాపూర్ సాయిల మహిపాల్ యాదవ్ బెన్నూర్ రాఘవేంద్ర రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంపిటిసి, జెడ్పిటిసిలు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

నందిగామ, జూలై 04(ప్రజాజ్యోతి):
ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలంటే గ్రామ సీమ నుండి దేశ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాక సందర్భంగా టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నుండి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ సైనికులు సభకు తరలారు. నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలు రెండు మున్సిపాలిటీల నుండి 600 వాహనాలు 3,000 మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య విభాగాలు, అదేవిధంగా ముఖ్య కార్యకర్తలు మల్లికార్జున ఖర్గే సభకు భారీ కాన్వాయ్ తో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో ప్రదర్శనగా బయలుదేరడం విశేషం. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగాన్ని రూపుమాపే విధంగా భారతీయ జనతా పార్టీ కుట్రలు పన్నుతోందని ఇందులో భాగంగానే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగిందని రాజ్యాంగ పై జరుగుతున్న కుట్రలను ముక్తకంఠంతో నిలదీసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చుతారని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు బలపరచాలని అన్నారు. బీజేపీ పాలనలో దళిత, గిరిజన మైనార్టీలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరిచి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపరచడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ సమీకరణతో ముందుకు రావడం పట్ల ఆయా మండలాల అధ్యక్షులను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను, వివిధ విభాగాల నాయకులకు కార్యకర్తలకు ఎలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి

తాండూర్ జూలై 4(ప్రజా జ్యోతి :
ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న నిలువు దోపిడిని విద్యాశాఖ వెంటనే నిలుపుదల చేయాలని సీపీఎం,యం హెచ్ పి ఎస్, సిఐటీయు,ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన సీపీఎం, సిఐటీయు,యం హెచ్ పి ఎస్, మైనారిటీ హక్కుల పోరాట సంఘం సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు అబ్దుల్ వాహెబ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాల పై ప్రత్యేక నిఘా పెట్టి తీసిన నియంత్రణ పుస్తకాల విక్రయం దుస్తులు వంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య వ్యవస్థను ఒక వ్యాపారంగా సంస్థలుగా మార్చుకున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అన్ని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు 25శాతం ఉచితంగా ప్రవేశాలు కల్పించాలని కోరారు. తాండూరు పట్టణంలో కొనసాగుతున్న నారాయణ, శ్రీ చైతన్య పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడితో పాటు పుస్తకాలు, యూనిఫామ్స్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. తాండూరు మండల ఎంఈఓ, ప్రైవేటు స్కూల్ యజమానులతో కుమ్మక్కై విచ్చలవిడిగా అధిక ధరలకు పుస్తకాలు యూనిఫామ్స్, విక్రయించేందుకు పరోక్షంగా మద్దతునిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ద్వారా అనుమతిని పొంద కుండానే రాత్రి పగలు తేడా లేకుండా విక్రయాలు చేపడుతున్నారని చెప్పారు. అట్టి విద్యా సంస్థలపై చర్య తీసుకోకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) కలెక్టర్ స్పందించి తాండూరు మండలం ఎంఈఓ పైన ప్రైవేటు పాఠశాలల యజమానులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.




తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న అనుమతి లేని పాఠశాలలు, కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. జూన్ మొదటి వారంలో చేపట్టే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడమే కాదు ప్రభుత్వ ఉద్యోగులు, ఎంపీ, ఎమ్మెల్యే,ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ లు అందరు కూడ ప్రభుత్వ బడులలో వారి పిల్లల్ని చేర్పించినప్పుడే నిజమైన బడిబాట అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పోరాట సంఘం తాండూర్ పట్టణ అధ్యక్షుడు సాదిక్,సీపీఎం తాండూర్ నాయకుడు వెంకటేష్, దళిత సంఘం నాయకుడు వై రాములు, ఎమ్ హెచ్ పి ఎస్ తాండూర్ డివిజన్ కన్వీనర్ సమియోద్దీన్,సిరాజ్,ముస్తఫా, ఎండి ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు

### యువతకు హితావు పలికిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్

### మూడు మండలాల పోలీస్ స్టేషన్ల భూమి పూజ కు హాజరైన డిజిపి

కొడంగల్, జులై 04
ప్రజా జ్యోతి న్యూస్ :



శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంలో 10 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్లకు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డిజిజి తాన్సీర్ ఎగ్బాల్, ఎస్పీ నారాయణరెడ్డి, హౌసింగ్ బజిపి రమేష్, సీఎం సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి లతో కలిసి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ కొడంగల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శంకుస్థాపనలు గావించి, భూమి పూజ చేశారు. కొడంగల్ పోలీస్ స్టేషన్ 2.96 కోట్లు, సర్కిల్ పోలీస్ స్టేషన్ 84.50 లక్షలు, దుద్యాల పోలీస్ స్టేషన్ 3 కోట్లు, బొమ్మరాస్ పేట్ 2.96 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టే పనులకు డైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ జనరల్ జితేందర్ శంకుస్థాపన గావించారు. అనంతరం డీజీ పి జితేందర్ మాట్లాడుతూ... ప్రజల సౌకర్యార్థం అధునాతన సౌకర్యాలతో పోలీస్ స్టేషన్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. కొడంగల్ పరిధిలో 10 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టే పోలీస్ స్టేషన్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని అని ఆయన తెలిపారు. పోలీస్ స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి మాదకద్రవ్యాల తరలింపు పై ప్రత్యేక నిఘాతో దోషులను గుర్తించడంతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. యువత చెడు వ్యసనాలకు గురి కావడం వల్ల కుటుంబాలు




చెల్లాచెదురు అవుతున్నాయని, ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్ధాలను తెలుసుకొని తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ల శంకుస్థాపన కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయకుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనర్జీ-ఎఫిషియెంట్ బి.ఎల్.డి.సి సీలింగ్ ఫ్యాన్ల శ్రేణి ప్రారంభం

### 1,000 కోట్ల మార్కెట్లోకి నిప్పో ప్రవేశం

శేరిలింగంపల్లి,జూలై 04 (ప్రజాజ్యోతి):
ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రికల్ బ్రాండ్ నిప్పోను తయారు చేసే ఇండో నేషనల్ లిమిటెడ్,తన హెూం సొల్యూషన్స్ పోర్ట్ఫోలియోను విస్తరిస్తూ కొత్త బి.ఎల్.డి.సి (బ్రష్లెస్ డైరెక్ట్ కరెంట్) సీలింగ్ ఫ్యాన్ల శ్రేణిని



ప్రారంభించింది.తక్కువ విద్యుత్ వినియోగంతో అధిక పనితీరు ఇవ్వడానికి వీటిని రూపొందించగా, భారతదేశంలో వేగంగా పెరుగుతున్న ఎనర్జీ-ఎఫిషియెంట్ ఫ్యాన్ విభాగంలో నిప్పో వ్యూహాత్మక ప్రవేశాన్ని ఇది సూచిస్తోంది.భారతదేశంలోని బి.ఎల్.డి.సి ఫ్యాన్ మార్కెట్ ప్రస్తుతం సుమారు 1,000 కోట్లుగా అంచనా వేయబడింది,వచ్చే కొన్ని సంవత్సరాల్లో ఇది 20%–%25% సిఏజీఆర్ వద్ద వృద్ధి చెందుతుంది. ఈ విభాగంలో తదుపరి ఐదు సంవత్సరాల్లో 10% మార్కెట్ వాటాను సాధించాలన్న లక్ష్యంతో నిప్పో ఈ అడుగు వేసింది.కంపెనీ యొక్క బలమైన పరిశోధన,అభివృద్ధి సామర్థ్యం, నమ్మకమైన ఉత్పత్తి నాణ్యత, విస్తృత రిటైల్,ఈ-కామర్స్ పంపిణీ నెట్వర్కులు దీన్ని మద్దతు ఇస్తాయి.ఈ ప్రారంభం గురించి నిప్పో సీఈఓ పవన్ కుమార్ బీవీఎస్ మాట్లాడుతూ... బి.ఎల్.డి.సి ఫ్యాన్ శ్రేణితో సీలింగ్ ఫ్యాన్ విభాగంలోకి ప్రవేశించడం మాకు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తోంది.ఇవి ఎనర్జీ ఎఫిషియెన్సీతో పాటు స్టైలిష్ డిజైన్,దీర్ఘకాలిక మించిన పాదుపును అందిస్తాయి.భారతీయ గృహాల కోసం మేము మరింత సుస్థిరమైన మరియు వినూత్నమైన ఉత్పత్తుల శ్రేణిని నిర్మించాలన్న మా ఆకా%శీక్షకు ఇది ప్రతిబింబిస్తుంది.ఫ్యాన్ విభాగంలో దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా,నిప్పో త్వరలో ప్రీమియం బి.ఎల్.డి.సి ఫ్యాన్లను కూడా పరిచయం చేయనున్నది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా మరింత అధిక నాణ్యత గల ఫ్యాన్లను అందించి,స్మార్ట్ ఎనర్జీ-ఎఫిషియెంట్ హెూమ్ సొల్యూషన్స్ విభాగంలో తమ స్థానం మరింత బలపరచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

## 120 ఏళ్ల చరిత్ర కలిగిన దేశంలోని పురాతనమైన వాణిజ్య సంఘాల్లో ఒకటైన పీహెచ్డీసీసీఐ ఇప్పుడు తెలంగాణలో అడుగుపెట్టింది

శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):
భారతదేశంలోని పురాతన, ప్రముఖ జాతీయ వాణిజ్య సంఘం అయిన పీహెచ్ డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తన తెలంగాణ శాఖ ల ను ప్రారంభించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, పోకర్ణ గ్రూప్ చైర్మన్ %ఓ% మేనేజింగ్ డైరెక్టర్ అయిన గౌతమ్ చంద్ జైన్ తొలి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయనకు రాయిల పరిశ్రమ స్టోన్ ఇండస్ట్రీ ఫ్యాషన్ రంగంలో 50 సంవత్సరాల అనుభవం ఉంది.ఈ సందర్భంగా భారతదేశ%-%యుకె ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ భారత పరిశ్రమలపై ప్రభావం అనే అంశంపై ఓ ఇంటరాక్టివ్ సెషన్ మాదాపూర్ లోని హెూటల్ అవాసాలో గురువారం రాత్రి నిర్వహించారు. ఆ సమావేశంలో ముఖ్యాంశాలు: గౌరవ్ విఠ ఓవెన్, యుకె డిప్యూటీ హై కమిషనర్ (ఆంధ్రప్రదేశ్ %ఓ% తెలంగాణ), ముఖ్యఅతిథి మాట్లాడుతూ ఈ ఎఫ్ టి ఏ ఒప్పందం ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుతుందని పేర్కొన్నారు.గత ఏడాది 43 బిలియన్ల వాణిజ్యం జరిగినట్లు చెప్పారు. ఇది తదుపరి 10 సంవత్సరాల్లో 50% పెరుగుతుందని అంచనా. హైదరాబాద్ లోని తమ కార్యాలయం ద్వారా భారత ఎగుమతిదారులకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. హేమంత్ జైన్, పీహెచ్డీసీసీఐ జాతీయ అధ్యక్షుడు 15,000 కోట్ల కేటల్ ఇక గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. పీహెచ్ డి సిసిఐ దేశవ్యాప్తంగా 30



రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోందని, 55 ఇండస్ట్రీ విభాగాలు కలిగి ఉందని వివరించారు. 1.5 లక్షలకు పైగా ప్రత్యక్ష మరియు పరోక్ష సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం చాంబర్ మాట వింటుంది.పాలసీ రూపకల్పనలో భాగస్వామ్యం కావడం చాలా ఆవశ్యకం, అన్నారు.ప్రొఫెసర్ చేతన్ శ్రీవాస్తవ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, అంతర్జాతీయ వ్యవహారాల విభాగం డైరెక్టర్, భారత్%-%యుకె సంబంధాల చరిత్రను వివరిస్తూ భవిష్యత్తులో తలెత్తగల జియో-ఎకనామిక్ సవాళ్లపై మాట్లాడారు.గౌతమ్ జైన్ ఈ ఒప్పందం ఎగుమతిదారులకు ఉపయోగపడుతుంది. పేపర్వర్క్ తగ్గుతుంది.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మెరుగవుతుంది. ఇది విన్%-%విన్ ఒప్పందం,అన్నారు.అలాగే పి హెచ్ డి సి సి ఐ గురించి మాట్లాడుతూ...ఇది జీవం ఉన్న చాంబర్, అన్నారు.డా. రంజిత్ మెహతా,ప్రధాన కార్యదర్శి, పి హెచ్ డి సి సి ఐ ఇండియా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. యుకె నుండి మానవ వనరులు మరియు టెక్నాలజీ తీసుకురావడం ద్వారా మన ఎం ఎస్ ఎం ఈ కి భారీ అవకాశాలు కలుగుతాయి. క్లీన్ ఎనర్జీ లక్ష్యాల కోసం యూకే టెక్నాలజీ ఉపయోగపడుతుంది, అన్నారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ బస్తీల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త పైపులైన్ల నిర్మాణం చేపడుతామని జలమండలి అధికారులు,ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. అనంతరం కార్పొరేటర్



మాట్లాడుతూ.. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు.దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.దీన్ని అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తొలగిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. అనంతరం సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, హెచ్ఎం దబ్బు ఎస్%ఓ% ఎస్ బి వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి,వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి,సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, లింగారెడ్డి,సురభి కాలనీ అధ్యక్షులు శేఖర్, కొండంద రామ్,కుమార్, కొండల్ రెడ్డి, నయూమ్, అశ్రఫ్,నరసింహ,కొండల్ రావు, మహిళలు లక్ష్మి, కుమారి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి మూలస్తంభాలు – నేడు రోడ్డున పడిన జర్నలిస్టుల హక్కుల కోసం గళం"

### ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్

జగిత్యాల, జులై04,ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర సృష్టిలో తమ ప్రాణాలను పణంగా పెట్టి, గళమెత్తి, ప్రపంచానికి ఈ ఉద్యమాన్ని చాటి చెప్పిన విలేఖరులు %–% నేడు కూడు గుడ్డ నీడ కోసం రోడ్డున పడడం అనేది హృదయాన్ని కుదిపేసే విషాదకథ. తెలంగాణ సాధనలో ఈ వృత్తి ప్రతినిధుల పాత్రను ఏ విధంగా విస్మరించారో, అదే తీరు ఇప్పటికీ కొనసాగుతున్నదన్న భావన ఈ సందర్భంలో చాలా బాధాకరంగా నిలుస్తోంది. ఆ ఉద్యమ సమయంలో రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికార యంత్రాంగాల ఆగడాలు, వ్యవస్థల అసమర్థతలపై జర్నలిస్టులు నిష్కల్మషంగా రాసిన కథనాలే తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని నింపాయి. ఉద్యమాన్ని ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లిన సాక్ష్యాలు పత్రికా పుటలే.
ఉద్యమ సమయంలో అనేక మంది జర్నలిస్టులు అరెస్టులకు గురయ్యారు, కేసులు ఎదుర్కొన్నారు, కొట్లాటలు చేశారు. ఎన్నో క్షణాల్లో జీవితం ప్రమాదంలో పడింది. కానీ, వారు రాసిన వార్తలే, ప్రసారించిన సమాచారం ద్వారానే ఉద్యమం ఉరుకులు పరుగులు పెట్టింది. అయితే, తెలంగాణ వచ్చిన అనంతరం జర్నలిస్టులకు గుర్తింపు కల్పించాల్సిన బాధ్యత ఉన్నపుడు మాత్రం వారి సంగతిని మర్చిపోయిన ప్రభుత్వం %–% ఇది చరిత్రకు హేళన చేయడమే.
ప్రస్తుత పరిస్థితిని చూస్తే... జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చింది ఉచిత బస్ పాస్ మాత్రమే. అది కూడా తగిన స్థాయిలో అందరికీ అందుబాటులో లేదు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే, ఒక లక్ష రూపాయలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులిపేస్తుంది. ఇది ఎంతలా అన్యాయమో %–% అదే ఉద్యమం ద్వారా వచ్చిన నాయకులు మాత్రం స్థానిక సంస్థల నుండి పార్లమెంటు వరకు ఎదుగుతున్నారు. వారిని గెలిపించడంలో పాత్ర వహించిన జర్నలిస్టులు మాత్రం ఒక్క 75 గజాల స్థలాన్ని కూడా పొందలేక న్యాయంగా పోరాడాల్సిన పరిస్థితిలో ఉన్నారు.
ఇతర రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ వసతి ఉంది. తెలంగాణలో అది కల్పించబడలేదు. పత్రికలలో పని చేసే జర్నలిస్టులకు జీతాలు సరిగ్గా ఇవ్వని సంస్థలు ఉన్నాయి. కొన్ని సంస్థలు మాత్రం కథనాల ఆధారంగా 'లైన్ అకౌంట్' రూపంలో పెయిమెంట్ ఇస్తున్నాయి. మరికొన్ని ఏదీ ఇవ్వవు. అయినా జర్నలిస్టులు న్యాయం కోసం అలుపెరగకుండా పనిచేస్తూనే ఉన్నారు. ఇది వారి వృత్తినిష్ఠకి, విలువలపట్ల నిబద్ధతకి నిదర్శనం.
లేబర్ యాక్ట్ ప్రకారం జర్నలిస్టులు కూడా కార్మికులే. వారికి కనీస వేతనం, భద్రత, భవిష్యత్ ప్రయోజనాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ దురదృష్టవశాత్తూ, ప్రభుత్వాలు వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. మీడియా సంస్థలకు, ఛానల్ ఓనర్లకు పన్ను రాయితీలు, భవన అనుమతులు, వాణిజ్య సౌకర్యాలు కల్పించబడుతున్నాయి. కానీ ఈ వ్యవస్థకు శక్తినిచ్చే జర్నలిస్టులు మాత్రం పూర్తిగా



విస్మరింపబడుతున్నారు.
ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో "మన నీళ్లు %–% మన నిధులు %–% మన నియామకాలు" అంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన వారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హక్కులే జర్నలిస్టులకు నిరాకరించడం ఎంతో దురదృష్టకరం. ఉద్యోగాల కల్పన లేదు. ఉపాధి అవకాశాలపై చర్చ లేదు. ప్రైవేట్ మీడియా ఉద్యోగాలలో జీతాలు తక్కువగా ఉండటం, గుర్తింపు లేకపోవడం వలనే కొంతమంది నిరుద్యోగులు చిన్నచూపు పొందుతున్నారు.
ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టులు హక్కుల కోసం రిలే దీక్షలకు దిగడం సమాజానికి ఒక హెచ్చరిక. మీడియా స్వేచ్ఛ, వృత్తి గౌరవం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. కనీస వేతనాలు, వైద్య సేవలు, పెన్షన్ విధానం, ప్రాధాన్యత కలిగిన రియాయితీలు, జీవన భద్రత వంటి అంశాల్లో చట్టబద్ధంగా పునర్నిర్వచన జరగాలి. జర్నలిస్టు సంక్షేమ సంఘాల సూచనలతో ప్రత్యేక నిబంధనలు రూపొందించి అమలు చేయాలి.
తెలంగాణ ఉద్యమ ఆత్మకు ఇది నివాళి అవుతుంది. ఈ న్యాయ పోరాటానికి సామాజిక మద్దతు, రాజకీయ సంకల్పం అనివార్యమైనవి. జర్నలిస్టుల వృత్తి గౌరవం అంటే, అది ప్రజాస్వామ్యం గౌరవం. రాష్ట్రం ప్రయోజనాల కోసం పోరాడిన వాళ్లను విస్మరించడం అంటే అదే రాష్ట్ర సంకేతాలను దారుణంగా పరిగణించడం. అందువల్ల, తెలంగాణ జర్నలిస్టులకు న్యాయం చేయడమే నిజమైన ప్రజాస్వామ్య అభివృద్ధి.
ఇది మా గళం కాదు %–% ఇది ఉద్యమ గళం!

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు ఆషాడ గోరింటాకు ఉత్సవం

జగిత్యాల టౌన్,జులై 04, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపం లో గలశ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో శుక్రవారం 2025 జులై 4, ఆషాడ మాసం, కృష్ణ పక్షం,



నవమి పర్వ దినంను పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. తదనంతరం ఆషాడ మాసం పురస్కరించుకొని గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు.
ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, చిలుకముక్కు విష్ణు ఆచార్య, మహిళా సమితి సభ్యులు లత, జయశ్రీ, లత, శ్రీనిజ, సరిత, లక్ష్మి, శ్రీలత, ప్రసన్న, రజిత, శైలజ, వాణి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా వాసికి డాక్టరేట్ ప్రధానం

జగిత్యాల, జులై04,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా తక్కల్లపల్లి గ్రామానికి చెందిన ముదిగంటి దీప్తి రెడ్డి కి ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్రంలో పీహెచ్డీ డిగ్రీ చేశారు దీప్తి ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఇష్యూస్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలపై ప్రొఫెసర్



జె. వివేకవర్ధన్ లైబ్రేరియన్ ఆచార్య జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీహెచ్డీ డిగ్రీ పూర్తి చేసి వీరి సిద్ధాంతములో రూపొందించిన మోడల్ కేవలం ఇంజనీరింగ్ కళాశాల సెక్యూరిటీ ఇష్యూలే కాకుండా అకాడమిక్ స్పెషల్ మరియు పబ్లిక్ లైబ్రరీలకు కూడా అన్వయించుకోవచ్చునని దీప్తి రెడ్డి తెలిపారు ప్రస్తుతము మహాత్మ జ్యోతిబాయ్ పూలే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఉమెన్స్ పెద్దపల్లి జిల్లాలో లైబ్రేరియన్ గా విధులు నిర్వర్తిస్తున్న దీప్తి కి పీహెచ్డీలో డాక్టరేట్ పట్ట అందుకున్న సందర్భంలో తమ మిత్రులు సన్నిహితులు తోటి ఉద్యోగులు మరియు శ్రీమతి అంజలి కుమారి ఆర్ సి ఓ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జ్యోతిబాయ్ పూలే ప్రభుత్వ గురుకుల ఎడ్యుకేషనల్ సొసైటీ శ్రీమతి మణిదీప్తి డి సి ఓ పెద్దపల్లి జిల్లా శ్రీమతి వనజ ప్రిన్సిపాల్ జ్యోతిబాయ్ పూలే ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ కళాశాల పెద్దపెల్లి తదితరులు అభినందించారు.

## సైకిల్ పై సింహం సవారీ

### సింహం ఆ మజాకా సెల్ పోన్ మాట్లాడుతూ సైకిల్ పై ప్రయాణం

జగిత్యాల టౌన్, జులై 04, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలో మోహర్రం సందర్భంగా పులి వేశదారుడు సైకిల్ పై సెల్ పోన్ మాట్లాడుతూ తీరుగుతూ చూపరులను ఆకట్టుకుంది



సింహంతో ఆట సైకిల్ పై వేట అని పలువురు అను కుంటున్నారు

## తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ కాంపిటీషన్ రాష్టస్థాయి సిల్వర్ గోల్డ్ సాధించిన గంగపుత్ర ముద్దుబిడ్డ

జగిత్యాల,జులై 4, (ప్రజాజ్యోతి)

సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న గంగపుత్ర ముద్దుబిడ్డ బింగి శివ నందిని ని శుక్రవారం రోజున జగిత్యాల లో సన్మానించిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిది ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల




తిరుపతి కింగ్ బాక్సింగ్ మాస్టర్ రామాంజనేయులు గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి మాట్లాడుతూ ఆత్మరక్షణ ఈ రోజుల్లో కూడా ఎంతో అవసరమని అదేవిధంగా పిల్లల్లో కూడా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండడానికి కిడ్స్ బాక్సింగ్ ఎంతో దోహదపడుతుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ మాస్టర్ రామాంజనేయులు తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దెల గంగరాజ్యం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆరుముల్ల ఉమేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి

### కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల టౌన్,జులై 4, (ప్రజాజ్యోతి)
జగిత్యాల: వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఏక్ పెడ్ మా కే నామ్ ' ( మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో కలెక్టర్ ప్రారంభించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని సహకార సంఘాల పరిధిలో శుక్రవారం నాడు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జగిత్యాల పాక్స్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి ప్రారంభించారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సహకార శాఖ భాగస్వామ్యం కావడం ప్రశంసనీయం



అన్నారు. కార్యక్రమంలో పాల్గొని జిల్లా సహకార అధికారి సి .హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒకే రోజు 2500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సహకార సంఘాల పరిధి లోని అన్ని కార్యాలయాలు, గోదాముల పరిధి లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొక్కల సంరక్షణ ను జియో ట్యాగింగ్ ద్వారా పరి వేక్షిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్,ప్యాక్ జగిత్యాల అధ్యక్షుడు పత్తి మహిపాల్ రెడ్డి, కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు సహకార శాఖ అధికారులు సాయి కుమార్, సుజాత జగిత్యాల పీఏసీఎస్ కార్యదర్శి వేణు జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వీ విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్టు

జమ్మికుంట, జూలై04( ప్రజాజ్యోతి):

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగే కాంగ్రెస్ బహిరంగ సభ ని దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్వీ విద్యార్థి నాయకుల



ను ఇల్లందకుంట పోలీసులు గురువారం రాత్రి ముందస్తు అరెస్ట్ చేశారు. అదుపులోకి తీసుకున్న వారిలో జవ్వాజి అనిల్, వెనిశెట్టి నాగరాజు, చాతల రంజిత్ ఉన్నారు.. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. ఉద్యమాలు పోరాటాలు అరెస్టులు కేసులు కొత్తకదాని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి కానీ ప్రశ్నించే నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు.. ప్రజలను నిలువున ముంచుతున్న అప్రజాస్వామిక ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అలసత్వం

### నెలల పాటు ఎమ్మెల్యే నీ వద్ద చెక్కులు ఎందుకు..?

### నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్

జమ్మికుంట, జూలై04( ప్రజాజ్యోతి ):

పేద ప్రజల సంక్షేమం కోసం,పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలై ఇబ్బందులు పడుతున్న వారి కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చే సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో కౌశిక్ రెడ్డి రాజకీయం చేయడం తగదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.ముఖ్యమంత్రి,ప్రభుత్వం మీద కోపం ఉంటే సీఎంఆర్ఎఫ్ చెక్కులను సమయానికి లబ్ధిదారులకు అందించకుండా ఉండడమేంటని,కనీసం వచ్చిన చెక్కులను



పంపిణీ చేయడానికి కూడా సమయం లేదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులు పంపిణీ చేసే సమయంలో ముఖ్యమంత్రి ఫోటో తీసేసి చెక్కులు పంచుతున్నారని, అంతలా చెక్కులు పంచడం ఇష్టం లేకపోతే పంచడం మానేయాలని అన్నారు.ఎంతసేపు సోషల్ మీడియాలో తన ప్రచారం చేసుకోవడమే కాని,ప్రజల బాగోగులు విషయం కూడా చూడాలని,ఇదే విషయంలో గతంలో కూడా అనేక సార్లు డేట్లు అయిపోయి రీవాల్డేషన్ కోసం మరల చెక్కులు పంపడం,ప్రజా ప్రభుత్వంలో సమయానికి వచ్చిన చెక్కులను నెలల పాటు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది సరైన పద్ధతికాదని అన్నారు.

## ఖర్గే మీటింగుకు భారీ వాహన శ్రేణితో తరలిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో,జూలై 04, (ప్రజాజ్యోతి)
మల్లిఖార్జున ఖర్గే బహిరంగ సభకు సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ వాహన



శ్రేణితో నగరంలో ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ బయల్దేరి వెళ్లారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు మండల డివిజన్ల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొనే ఈ సమావేశంలో గ్రామ స్థాయి వరకు అధ్యక్షులు పాల్గొని ముఖ్య నాయకుల సందేశాలు విని నూతన ఉత్తేజంతో పార్టీ ప్రతిష్ఠతకు కృషి చేస్తారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలని కాపాడాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

జమ్మికుంట, జూలై04( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ముంపు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డ్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, రామన్న పల్లె, కృష్ణ కాలనీ ప్రాంతాలలో సైడ్ డ్రైనేజీలు నిర్మించి వరద ముప్పు నుంచి కాపాడాలని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కోలకాని రాజు బిజెపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా ప్రభుత్వాలు మారినా పరిస్థితిలో మార్పు లేదని, మున్సిపల్ కమిషనర్ కి వరద ముంపు ప్రాంతాల్లో నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గత నెల రోజుల క్రితం భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన ఏలాంటి అభివృద్ధి పనులు చేపట్టేందుకు కమిషనర్ స్పందించకపోవడంతో శుక్రవారం గాంధీ చౌరస్తా నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి మున్సిపల్ ఆఫీస్ నీ ముట్టడించి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ప్రజల సమస్యలపై ప్రభుత్వ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈసందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గెలిచిన దగ్గరినుండి నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, వెయ్యి కోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన కౌశిక్ రెడ్డి కనీసం తన ఎమ్మెల్యే నిధులు నుంచి కూడా ఒక పైసా కూడా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు, మున్సిపల్ కమిషనర్ రెండు ఆర్థిక సంవత్సరాల పన్ను వసూలు ముందుగానే ప్రజల ముక్కు పిండి వసూలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వం నుండి ప్రశంస పత్రంతో పాటు పారితోషికంగా మూడు కోట్ల రూపాయలను మున్సిపాలిటీ కి ఇచ్చిందని, ఆ నిధులు వరద ముంపు ప్రాంతాల్లో కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు, నాయకులు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రమా రెడ్డి , కోరే రవి, అప్పం మధు, బచ్చు శివ కుమార్, వేముల జగన్, మాజీ కౌన్సిలర్ తుడి రవిచందర్, కనుమల్ల లక్ష్మి, కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, రామస్వామి, రాజేష్, రాకేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, ఇటుకాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ ఖార్గే సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

కోనరావుపేట: జూలై. 4(ప్రజా జ్యోతి)
ఎల్బీ స్టేడియంలో జరగనున్న గ్రామస్థాయి అధ్యక్షుల బహిరంగ సభకు కొనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య



ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం.

సత్తుపల్లి జూలై4(ప్రజా జ్యోతి).

బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక రంగంపై ఎన్నడూ లేని విధంగా వివక్షత చూపుతుందని దానిలోని భాగంగానే కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా చేయటం కోసం అదేవిధంగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తేవడం కోసం తీవ్రమైన ప్రయత్నం జరుపుతుందని దీని వ్యతిరేకంగా పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు కార్మిక వర్గానికి రైతాంగానికి పిలుపునిచ్చారు.సత్తుపల్లిలో హమాలి భవన నిర్మాణ కార్మికుల అడ్డాల దగ్గర జూలై 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గ్రూప్ మీటింగులు కరపత్రాలతో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో సంఘటత అసంఘటిత రంగాలలో సుమారు 42 కోట్ల మంది కార్మిక వర్గం ఉందని అందులో



కేవలం ఏడు కోట్ల మంది కార్మికుల సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతర చట్టాల అమలు అవుతున్నాయని మిగతా 35 కోట్ల మంది కార్మిక వర్గం చాలీచాలని జీతాలతో జీవితాలు వెలదీస్తున్నారని వారు అన్నారు. దేశ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదానికి అంబానీలకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని దేశ పరిశ్రమల దెబ్బతీసి విదేశీ పెట్టబడిన విచ్చలవిడిగా దేశంలో ఒక ఆహ్వానిస్తున్నారని,దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని వారు అన్నారు. కనీస వేతనాల చెల్లింపు చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించాలి కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు జీవోను విడుదల చేయకపోవడం అత్యంత దారుణమైన విషయమని వారు అన్నారు. కార్మికులకు వృద్ధాప్యంలో తగిన సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యతని కనుక కనీసం పెన్షన్ రూపంలో 9వేల రూపాయలు నిర్ణయించాలని దీనికి కార్మిక వర్గం మరింత ఐక్యంగా పోరాడాలని అవసరం ఉందని వారు అన్నారు. కార్మికుల చట్టాలను,హక్కులను, కాపాడుకోవడం కోసం జూలై 9న జరిగే దేశ వ్యాప్తి సార్వత్రిక విజయవంతం చేయాలని వారు కోరారు.

# వరద విపత్తుల నిర్వహణకు పూర్తిస్థాయి లో సన్నద్ధం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయి లో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్,అడ్మినిస్ట్రేషన్ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్,డి.ఎం.కన్సల్టెంట్ డాక్టర్ వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతం కృష్ణ తేజ,బి.అనుపమ,టి.జె. సంద్ర, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.విపత్తుల సమయంలో రెవెన్యూ, నీటి పారుదల,మున్సిపల్,పంచాయతీ రాజ్,వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు పరిధిలో చేపట్టిన పనుల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఏడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయని, మున్నేరు నదీ పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, తిరుమలాయపాలెం మండలంలో రాకాసితండా, అజ్మీరా తండలో 150 మందిని ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సంరక్షించాల్సి వచ్చిందని అన్నారు.గత ఏడాది వరదలలో ఆరుగురు చని పోయారని కలెక్టర్ తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఇంటికి 10 వేల రూపాయల చొప్పున సహాయం అందించిందని, భారీ ఎత్తున పశు సంపద కూడా నష్టం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు.ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధం అయ్యామని, నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామని అన్నారు.విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఆస్కారం లేకుండా ముందుగానే ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వరదల ఉధృతి ఆధారంగా ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, ఏ స్థాయిలో నీరు వస్తే ఏ ప్రాంతాల ప్రజలను తరలించాలో ఎస్.ఓ.పి. తయారు చేసుకున్నామని తెలిపారు.ప్రజల నివాస సమీపంలోనే సురక్షిత ప్రాంతాలను రెస్క్యూ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలకు విపత్తు నిర్వహణ పట్ల అవగాహన కల్పించామని అన్నారు.వరద విపత్తు సమయంలో సహాయం కోసం ప్రజలు నేరుగా సంప్రదించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 300 పైగా ఆపద మిత్రలకు, స్థానిక కార్పోరేటర్ లు, ప్రజా ప్రతినిధులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించామని అన్నారు.వరద రాకముందే యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపుకు చర్యలు చేపట్టామని, వరద ప్రభావిత ప్రాంతాలలో ఆపద మిత్రలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో నీటి వనరుల్లో 75 శాతం మాత్రమే నిండి ఉండేలా చూస్తున్నామని, ఎక్కడా చెరువు కట్టలు కొట్టుకొని పోకుండా చూస్తున్నామని అన్నారు.ఖమ్మం జిల్లాలోని వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంతో పాటు వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో వరద పరిస్థితులు, నీటి వనరుల నీటి నిల్వలు, మున్నేరు నది ప్రవాహం నిరంతరం మానిటరింగ్ చేయడం చాలా ముఖ్యమని అన్నారు. వరదల సమయంలో ప్రజలు సెల్ఫీ కోసం బయటకు రాకుండా అవగాహన కల్పిస్తున్నామని, విపత్తుల సంఘంలో సాధారణంగా కనిపించే పరిస్థితులు అన్ని నిమిషాల కాలంలో భయంకరంగా తయారు అవుతాయని అన్నారు.వరదల తర్వాత సాధారణ పరిస్థితులను వేగవంతంగా పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని



తెలిపారు. ఆకేరు, మున్నేరు నదులలో వాటర్ గేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో లిఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ మాట్లాడుతూ నీటి వనరులు,చెరువులు, చెక్ డ్యాంల వద్ద అవసరమైన చోట పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. పిడుగులు పడినప్పుడు రైతులు చెట్ల కింద ఉండి మరణించకుండా వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.వరదల సమయంలో పాఠ్య పుస్తకాలు కోల్పోయిన పిల్లలకు తప్పనిసరిగా మళ్ళీ నోట్ బుక్స్,పాఠ్య పుస్తకాలు అందించాలని అన్నారు. వరద బాధితులకు విద్యా సర్టిఫికెట్లతో పాటు రేషన్ కార్డ్,గ్యాస్ కార్డు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు కూడా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.విపత్తుల నష్టాల తగ్గింపునకు మనమంతా కృషి చేయాలని అన్నారు. నాలాలు, నదీ ప్రవాహాల మార్గంలో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయ అని చెక్ చేసుకోవాలని అన్నారు. విపత్తుల వల్ల ఆర్థికంగా ఎంత నష్టం అవుతుందో అంచనా వేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే సమాచారం అందేలా చూడాలని అన్నారు. జూన్ 16న కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారని అన్నారు. జిల్లాలో అన్ని రకాల ప్రమాదాలకు ఒకే వేదిక నుంచి సమాచారం అందించేలా చూడాలని అన్నారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగరంలో మురికి కాల్వల,నాలాలను పూర్తి స్థాయిలో పూడీక తీత తీశామని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డాం ఎత్తు తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వరదల సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా పటిష్ట చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నామని అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటి కప్పుడు అధ్యయనం చేస్తూ రైతులను సన్నద్ధం చేస్తున్నామని అన్నారు.గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న 66 విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించామని అన్నారు.చెరువు దగ్గర ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు మళ్ళీ పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి కోల్పోయిన సర్టిఫికెట్లను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజాస్టర్ సర్వైవర్ గైడ్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఆపద మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.

కమ్మర్ పల్లి జులై 4,ప్రజా జ్యోతి.

మన ఉమ్మడి రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పుట్టిన రోజు వేడుకలు కమ్మర్ పల్లి మండల పరిషత్ కార్యాలయము సిబ్బందితో సహ నిర్వహిచిన్నట్లు ఎంపీడీఓ చింతరాజ శ్రీనివాస్ తెపిపారు



## అల్లూరి స్ఫూర్తితో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

### -సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి. నర్సారెడ్డి

భద్రాచలం టౌన్,జూలై 4(ప్రజాజ్యోతి):

దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి ఎంబి నర్సారెడ్డి పూలమాల వేసిన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తితో ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు ఏ ఆశయం కోసం అయితే పోరాడారు అందుకు కృషి చేయటమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి



గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వైవి రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, కొలగాని రమేష్, కుంజ శ్రీనివాస్, అన్వేష్ శ్రీనివాస్, ఎస్ భూపేందర్, ఎస్ అజయ్ కుమార్, కొరసా రవి, లంక ఆది, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ

భద్రాచలం టౌన్, జూలై 4(ప్రజాజ్యోతి):

జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం



చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో అమరవీరుల స్థూపాల వద్ద జరిగిన ప్రారంభ కార్యక్రమంలో సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదవ తేదీ దేశవ్యాప్త సమ్మె నిర్వహించాలని కార్మిక ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయని అన్నారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఉద్యోగులు కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం పది గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని, బిజెపి దాని మిత్రపక్ష పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో వీటి అమలు కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ఈ సమ్మెలో వ్యవసాయ కార్మికులు రైతులు దేశంలో ఉన్న సమస్త రంగాల ప్రజలు పాల్గొంటున్నారని అన్నారు. కాబట్టి ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఇప్పటికే విస్తృతమైన ప్రచారం జరుగుతోందని, జూలై 9 వ తేదీన పెద్ద ర్యాలీ జరుగుతుందని,ఆ ర్యాలీలో కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు, ఎం బి నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గడ్డం స్వామి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పోరాటాలు ఆందోళన ద్వారానే ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలను తిప్పి కొట్టి కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, పట్టణ అనుబంధ సంఘాల రంగాల నాయకులు వై వి రామారావు, కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, అప్పారి రాము, ఏ నరసింహాచారి, గుమ్మడి నాగరాజు, ఎస్ భూపేందర్, డి సతీష్, ఎస్ జాకీర్ హుస్సేన్, టీ ముత్తయ్య, జి రామరాజు, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## 15వ బెటాలియన్ లో ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు.

సత్తుపల్లి జూలై4(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని సింగారం గ్రామంలో గల 15వ పోలీసు బెటాలియన్ కీర్తిశేషులు దివంగిత నేత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించినారు.



ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ శ్రీ ఎన్.పెదబాబు పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బెటాలియన్ కమాండెంట్ మాట్లాడుతూ శ్రీ కొణిజేటి రోశయ్య మంచి విద్యావేత్త అని, భాహు భాష ప్రవీక్యుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మంచి సేవలను అందించారని అన్నారు. అనేక రకాల మంత్రి శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. 2007లో ఆంధ్ర విశ్వవిద్యాలయం రోశయ్యకు గౌరవ డాక్టరేట్ను ప్రధానం చేసిందన్నారు. అటువంటి మహనీయుల ఆశయ సాదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు దళాధిపతి ఏ.అంజయ్య మరియు సహాయ దళాధిపతి ఎస్ డి రంగారెడ్డి మరియు ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యానాదుల కుటుంబానికి అండగా దాసరి మధుబాబు.

### మధుబాబు కృషితో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు.

సత్తుపల్లి జూలై4(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల గట్టు బజారులో నివాసం ఉంటున్న 10మంది యానాదుల కుటుంబాలు నిరుపేదగా ఉండటంతో, గతంలో వారు ఉండే ప్రదేశం లోతట్టుగా ఉండటంతో, గంగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వారికి మట్టి ఏర్పాటుచేసి లోతట్టు ప్రాంతం నుంచి సరి చేశారు.





అనంతరం వారి ఇంటి చుట్టూ ప్రహరీలు ఏర్పాటు చేసి నివాసానికి ఇబ్బంది లేకుండా చేశారు. వీరికి ప్రజా ప్రతినిధులతో మాట్లాడి 10 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేపించారు. వారికి కనీసం బ్యాంక్ అకౌంట్లు కూడా లేకపోవడంతో మధుబాబు యూత్ సభ్యుల ద్వారా బ్యాంకులలో అకౌంట్లను శనివారం ఏర్పాటు చేపించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్ తో మాట్లాడి వారికి సపోర్టుగా నేను ఉంటాను మీరు క్వాలిటీగా ఇల్లు కట్టి అప్పజెప్పండి అని,ఆ కుటుంబాలకు అండగా ఆయన ఉన్నారు. ఇంత సహాయం చేస్తున్న ఆయనకు గట్టు బజారు యానాదులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్దుబాటు సవరించే వరకు ఉద్యమం ఆగదు

### టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు,

నేలకొండపల్లి, జూలై 4 ప్రజా జ్యోతి:

ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను సవరించే వరకు ఉద్యమం ఆగదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు పేర్కోన్నారు. మండలం లోని వివిధ గ్రామాల పాఠశాలలో



సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రభుత్వం నర్సరీ, కేజీ తరగతులకు ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టి తరగతి కి ఒక ఉపాధ్యాయుడు ని కేటాయించి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. పాఠశాలలో ప్రవేశాల కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన ఆవసాలు పెరిగినందున్న అక్కడ నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. పదోన్నతలు కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ యూపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. నూతన జాతీయ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. గురుకుల పాఠశాలల సమయాన్ని విద్యా హక్కు చట్టం ప్రకారం 9 గంటల నుంచి 4.30 గంటల వరకు మార్చాలని' కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కట్టా పద్మ, అరవింద్, జ్యోతి, వెంటరమణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, తొర్తి గురవయ్య, నవాబ్సాహెబ్, కోటేశ్వరరావు, శ్రీను, స్వామి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టును ముఖ్యమంత్రి సందర్శించాలి

-జూరాల గేట్ల విషయంలో ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడటం లేదు

- గేట్ల మరమ్మతుల విషయంలో వాస్తవాలను కప్పిపుచ్చుతున్న మంత్రులు,అధికారులు

గద్వాల (ప్రజా జ్యోతి) జులై 04: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలి జాన్ వెస్లీ సీపీఎం తెలంగాణ రాష్ట్ర



కార్యదర్శి,పాలమూరు జిల్లా రైతులకు వరద ప్రదాయిని గా నిలిచిన జూరాల ప్రాజెక్టు ప్రమాదంలో పడటానికి పాలకులు చేసిన పాపాలే కారణం అని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అన్నారు.శుక్రవారం జూరాల ప్రాజెక్టును సందర్శించి తెగిపోయిన క్రస్ట్ గేట్ల రోప్లను పరిశీలించారు.అక్కడే ప్రాజెక్టు అధికారులతో విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ..ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు లక్ష ఎకరాలకు సాగు నీరును అందించే జూరాల ప్రాజెక్టు పై స్థానిక పాలకులు అనుసరించిన నిర్లక్ష్య విధానాల వల్లే ప్రాజెక్టు ప్రమాదంలో పడటానికి కారణం,ప్రాజెక్టు నిర్వహణ క్రస్ట్ గేట్ల మరమ్మతుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనబడుతోందని ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి లోపాలను సరి చేయడంలో నిర్లక్ష్యం చేసిందని అన్నారు. 8 గేట్లు రోపులు తెగిపోయి ప్రమాదంలో ఉంటే ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి జూరాల ప్రాజెక్టును సందర్శించి అధికారులతో సమీక్షించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.సొంత జిల్లాలో ఉండే ముఖ్యమైన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు.క్రస్ట్ గేట్ల రోప్ లను నాలుగు ఐదు సంవత్సరాల ఒకసారి మార్చాల్సి ఉన్నా ఎనిమిది పది సంవత్సరాలుగా మార్చడం లేదని కనీసం రోప్ లకు గ్రీసు వేయటంలో కూడా అధికారులు నిర్లక్ష్యం చేశారని గేట్ల నిర్వహణ మరమ్మతుల విషయంలో అధికారులు,కాంట్రాక్టర్లు అవినీతికిపాల్పడుతున్నట్టుగా రైతులు చెబుతున్నారని వాటిపై విచారణ జరపాలని అన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాజెక్టుకే ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు.వాహనాల రాకపోకల కోసం బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం మంచి పరిణామం,కానీ కేవలం కాగితాల వరకే పరిమితం కాకుండా వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.జూరాల ప్రాజెక్టుపై వాహనాల రాకపోకలు ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు కు ప్రమాదం తప్పదని హెచ్చరించారు.మొట్టమొదటి ప్రాజెక్టు ఐన జూరాలలో వరదల సమయంలో గేట్లను తెరవడం తగ్గుముఖం పట్టాక మూసివేయడానికి ఉపయోగించే గ్యాంటి క్రేన్ కేవలం ఒక్కటే ఉండటం వల్ల భారీ వరద వస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నిచారు.ఆల్ ఇండియా కిసాన్ సభ అఖిలభారత ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు బహుళార్థ సాధక ప్రాజెక్టు అని ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల ఎకరాల సాగు భూమికి నీరు అందించే ఇంతటి ప్రాజెక్టుకు గత బడ్జెట్లో 17 కోట్లు కేటాయించారని కానీ ఒక్క పైసా ఖర్చు చేయలేదని మళ్లీ ఈసారి కూడా 17 కోట్లే కేటాయించారని ఖర్చు చేయడంలో ప్రభుత్వాలు తాత్సారం చేయకూడదని అన్నారు.ప్రాజెక్టులపై ఎక్కడా వాహనాల రాకపోకలు ఉ



ండకూడదని కానీ జూరాల ప్రాజెక్టుపై వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయని దానివల్ల ప్రాజెక్టు భద్రతకు మరింత ముప్పు ఉంటుందని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం122 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని కానీ గతంలో కూడా ఇటువంటి అనేక జీవోలు విడుదల చేసి మధ్యలోఆగిపోయాయని ప్రభుత్వము తక్షణమే బ్రిడ్జికి టెండర్లు వేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పాలమూరు ప్రాజెక్టులు అన్నీ పూర్తి కావాలంటే ప్రభుత్వం తక్షణమే 2500 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ 18 టిఎంసిల సామర్థ్యం గల జూరాల ప్రాజెక్టును పాలకుల అసమర్థ విధానాల వద్ద 9 టీఎంసీలకు పరిమితం చేశారని విమర్శించారు. జూరాల నిర్వహణకు సంబంధించిన సీఈ కార్యాలయాన్ని గద్వాల నుండి తరలిస్తున్న సందర్భంగా ప్రస్తుత అధికార ప్రతిపక్షాలు కనీసం మాట మాత్రమైన ప్రశ్నించలేదని విమర్శించారు. నీటిపారుదల రోడ్లు భవనాల శాఖ సమన్వయ లోపం వల్ల పరిమితికి మించి వాహనాల రాకపోకలను అరికట్టలేకపోయారు. గత పాలకుల అసమర్థ విధానాలు రైతుల శాపాలుగా మారాయని ప్రస్తుత ప్రాజెక్టు భద్రతకి తీవ్ర ముప్పు ఏర్పడే పరిస్థితి ఎదురయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఆర్.శ్రీరామ్ నాయక్ గద్వాల,వనపర్తి జిల్లాల కార్యదర్శులు ఏ.వెంకటస్వామి,పుట్ల ఆంజనేయులు నాయకులు ఎండి. జబ్బార్,ఎండి. మహమూద్, బాల్ రెడ్డి, గోపి ఉప్పేర్ నరసింహ, రేపల్లె దేవదాసు, పరంజ్యోతి,ఈదన్న, మంచాల నరసింహ వెంకటస్వామి, రామకృష్ణ,గజేంద్ర,వీరేష్, పవన్,మేకల నరసింహులు,మోష, వినయ్,కృష్ణ, ఆనంద్,వెంకటరామయ్య తో పాటు గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

శంషాబాద్(ప్రజాజ్యోతి): శంషాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి పోరాట యోధుడు అమరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకొని తెలంగాణ పోరాటంలో కురుమలు చేసిన త్యాగాలు



బలిదానాలు స్మరిస్తూ అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య గారి ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ నాయకులు కర్రె మధుసూదన్ కుర్మ , శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్, తుల్జా గారి విజయ్ కుమార్, బుడుగు మహేందర్, శంషాబాద్ మున్సిపాలిటీ కురుమ సంఘం నాయకులు మరియు మండల నాయకులు అందరూ కలిసి నివాళులు అర్పించడం జరిగింది .

## మహిళా చట్టాలు, సహాయ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలి

మండల వైద్యాధికారి డాక్టర్ పి. స్వాతి

ఆత్మకూరు, జులై 04 (ప్రజాజ్యోతి):: మహిళా చట్టాలు, సహాయ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు మండల వైద్యాధికారి డాక్టర్ పి. స్వాతి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మహిళా సహాయత కమిటీ సభ్యులకు






సర్వోదయ సంస్థ ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం లో ఆత్మకూరు మండల వైద్యాధికారి పి. స్వాతి ముఖ్యధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు వారి ఆరోగ్యం కుటుంబ పనులలో బిజీ గా ఉండి కాపాడుకోవటం లేదని మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. రక్తహీనత ప్రతి మహిళ కు వస్తుందని చిరు ధన్యమూల తో చేసిన పిండివంటలు తినాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలనీ మనం ఆరోగ్యాంగా ఉంటేనే మన కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. సంస్థ ఫీల్డ్ కోర్డినేటర్ చాపర్తి రవీందర్ మాట్లాడుతూ.. లింగ బేధంతో మహిళాలు, బాలికలు హింసకు గురి ఔచున్నారని మహిళా రక్షణ చట్టాలు సహాయవ్యవస్థల గురించి మహిళా సహాయత కమిటీలకు శిక్షణలు ఇప్పించి గ్రామ స్థాయిలో మహిళా బాలికల సమష్యలను పరిష్కరించటం కోసం సర్వోదయ సంస్థ కృషి చేస్తుందని, 30 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంత మహిళా రైతుల అభిరుద్ది కి పనిచేస్తుదని వివరించారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల మహిళలు, సి ఏ ఉమా, శ్రీలక్ష్మి మహిళా సహాయత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకోం

యూనివర్సిటీ పాలకమండలి దిష్టిబొమ్మ దహనం

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 04(ప్రజా జ్యోతి). కాకతీయ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, బి ఆర్ ఎస్ వి, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యూ, ఎస్ ఎస్ యు, డీఎస్ ఏ, ఏఐడిఎస్ఓ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లోని ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ దగ్గర నుంచి పరిపాలన భవనం వరకు యూనివర్సిటీ పాలక మండలీ సభ్యుల దిష్టిబొమ్మతో శవయాత్ర ర్యాలీ నిర్వహించి అనంతరం పరిపాలన భవనం ముందు దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగర్జున పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ స్వారో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ డీఎస్సీఎ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ కుమార్ గణేష్ ఏ డి ఎస్ ఓ రాజేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు కట్టేందుకు యూనివర్సిటీ భూములను 15 ఎకరాలను స్థానిక ఎమ్మెల్యే కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ మరియు పాలకమండలీ సభ్యులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని కాకతీయ యూనివర్సిటీలో 15 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూలు కట్టేందుకు ఆమోదం తెలుపుకున్నారన్నారని, ఎవరిని అడిగి వారు ఇలాంటి సమావేశాలను ఏర్పాటు చేసుకొని ఆమోదం తెలుపుకున్నారని మేము అడుగుతున్నామన్నారు. గతంలో యూనివర్సిటీ భూములను కొంతమంది దుండగులు కబ్జా చేసిన కూడా ఇప్పటివరకు వారి పైన ఎలాంటి చర్యలను తీసుకోలేదన్నారు. ఈ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి సిఆర్పిఎఫ్ డిపార్ట్మెంట్ వారు కూడా తొమ్మిది ,పది ఎకరాలను ఆక్రమించి వాడుకుంటున్నారన్నారు. మళ్లీ ఇప్పుడు కొత్తగా యూనివర్సిటీలో 15 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు కట్టేందుకు పన్నాగం పన్నుతున్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు కాకతీయ యూనివర్సిటీలో కాకుండా బయట కట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ భూముల జోలికి ఎందుకు వస్తున్నారు అని అన్నారు. మొన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ఈరోజు కాకతీయ యూనివర్సిటీ భూములే మీకు మీ ప్రభుత్వానికి కనబడుతున్నాయా అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు పాలక మండల సభ్యులు కాకతీయ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ స్కూలు కట్టేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. మేము పూర్తిగా మీరు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. మీరు ఇలానే ఎక పక్షంగా ఉంటే యూనివర్సిటీలో పెద్ద ఎత్తున విద్యార్థులు ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ , ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్, బిరెడ్డి జస్వంత్, వివిధ సంఘాల నాయకులు గణేష్, సావిత్రి, పవన్ కుమార్, సందీప్, అజయ్, ప్రదీప్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

మధ్య నిర్మాణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు. ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడ్ టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉ



ంటానని ప్రధాని తెలిపారు. తాను ఈ పురస్కారాన్ని 140 కోట్ల మంది భారతీయుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురాతన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవేసుకుపోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్.. ముగ్గురితో యుద్ధం

మొదటిపేజీ తరువాయి..

పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు. పాక్, చైనాను ఎదుర్కొవడానికి బలమైన వాయు రక్షణ వ్యవస్థ ఉండాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను గుర్తించి.. వాటిని ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత సైనిక బలగాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్ వల్ల కొన్ని పాఠాలను సైతం నేర్చుకున్నామని చెప్పారు. మానవ మేథస్సుతోపాటు సాంకేతిక ద్వారా లెక్కలేనంత సమాచారాన్ని సేకరించి.. ఈ దాడులు నిర్వహించామని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ వివరించారు. గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు.

# టైగర్ క్యారిడార్ పేరుతో వచ్చి నా 49 జివో రద్దు

2

ఆదివాసులను అడవుల నుం డి దూరం చేసే జిఓ 49 ను ర ద్దుచేసి, హరితహారం పేరిట పో డు భూముల్లో మొక్కలు నా టడాన్ని




ఆపివేయాలని, మం త్రి సీతక్కను ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా, ట్రైబల్ మినిస్టర్ నియమించా లాని ఉట్నూర్ మండల కేం ద్రంలోని ఆదివాసి భవనంలో గురువారం ఆదివాసి సంఘా లు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆదివాసి హ క్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించి న ఈ రౌండ్ టేబుల్ సమావేశా నికి 20 ఆదివాసి సంఘాల ప్ర తినిధులు హాజరయ్యారు. మంత్రి సీతక్కను జిల్లా ఇన్చార్జి మంత్రిగా యధావిధిగా కొనసా గిస్తూ, గిరిజన సంక్షేమ శాఖను అప్పగించాలనే ప్రధాన డిమాం డ్ తో ఈ రౌండ్ టేబుల్ సమా వేశం కొనసాగింది. ఆదివాసి గిరిజన చట్టాలపై పూర్తి అవ గాహన ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్కను ఇన్చార్జి మంత్రిగా తొలగించడంతో ఆదివాసి జి ల్లాగా పేరు ఉన్న ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాకు అభివృద్ధి ప రంగా తీవ్ర అన్యాయం జరుగు తుందని, తెలంగాణ వచ్చాక గత పదేళ్లలో ఆదివాసీల అభి వృద్ధి కోసం అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు ఎ లాంటి చర్యలు తీసుకోలేదని, ఆదివాసీల జీవన విధానంపై అవగాహన లేని వ్యక్తులకు అప్పటి ప్రభుత్వం మంత్రి పద వులు కట్టబెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇ న్చార్జి మంత్రిగా సీతక్క ఆదివా సి గూడాలను అభివృద్ధి చేశార ని, ఇప్పటికే గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణాలు జరి గాయని పలువురు ఆదివాసి సంఘాల నేతలు తెలిపారు. రాష్ట్రంలో ఆదివాసీలు ఎక్కువ గా ఉన్నారూ కాబట్టి ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వారి స్థితిగతులు పూర్తి గా తెలిసినా సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ కేటాయిస్తే మా బ తుకులు మారుతాయని అన్నా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా సీతక్క ఉన్న ప్పుడు ఆదివాసిగూడలో గత పదేళ్లలో జరగని అభివృద్ధి ప నులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దె బ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, అదిలాబాద్ జి ల్లా అధ్యక్షులు పెందోర్ దాది రావ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో షెడ్యూల్ 5 ప్ర కారం గిరిజనుల హక్కులు కా పాడుట, జీవో 49 రద్దుతో పా టు మంత్రి సీతక్కను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమిస్తూ, గిరిజన సంక్షేమ శాఖను కేటాయించా లని ఆదివాసి సంఘాల నేత లు తీర్మానించారు. గురువారం రోజు అన్ని సంఘాలతో సమా వేశమై ఈ తీర్మానాన్ని ప్రవేశపె ట్టారు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ జిల్లా సార్ మేడి మె స్రం దుర్గు, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణే ష్, తోటి సంఘం రాష్ట్ర అధ్య క్షులు మర్సు కొల తిరుపతి, రా జ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ విష యం రావ్,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన పూసం సచిన్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొడప నగేష్, తుడుం దెబ్బ జిల్లా అ ధ్యక్షులు పెందోర్ దాదిరావ్, రా జ్ గోండ్ ఉద్యోగుల సంఘ జి ల్లా అధ్యక్షులు మెస్రం శేఖర్, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్య క్షులు సోయం జంగు, కూడ్మేత తిరుపతి, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యద ర్శి సేద్మకి రామారావు, కొలం సంగం వ్యవస్థాపక అధ్యక్షులు కొడప సోనేరావ్, ప్రధాన్ సం ఘం జిల్లా అధ్యక్షులు ఉయక సుదర్శన్,నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా నాయకులు త ట్రా అర్జున్, తుడుందెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు పంద్రం జై వంత్ రావ్, ఏటీఎం జిల్లా ప్ర ధాన కార్యదర్శి కుంరం బాజీ రావ్, ఎటి ఎఫ్ జిల్లా అధ్యక్షు లు పెందోర్ అర్జున్, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్య క్షులు గోడం రేణుక, ప్రధాన కా ర్యదర్శి పెందోర్ పుష్ప రాణి, ఆదివాసీ విద్యార్థి సంఘం జి ల్లా అధ్యక్షులు పెందోర్ సంతో ష్, ప్రధాన కార్యదర్శి సలాం వ రుణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గణేష్, జై భరత్ జిల్లా అధ్యక్షు లు పెందోర్ దీపక్, జై యస్ నా యకులు ఆడ హన్మంత్, ఇంద్ర వెల్లి రాగల్ జెండ అధ్యక్షులు తొడసం నాగోరావ్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు. పూ ర్కా బాబురావ్, ఆత్రం రవీంద ర్, కనక ప్రభాకర్,. కొలం సం ఘం రాష్ట్ర కోశాధికారి ఆత్రం ముకుంద్ రావ్, ఆదివాసీ నా యకులు లలిత బాయి, వెట్టి మనోజ్, త్రిమూర్తి, కనక హ న్ను, పూసం ఈశ్రు,జూగ్నక భర త్, గేడం భరత్, మెస్రం మోతి రామ్ తదితరులు పాల్గొన్నా రు.

## తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం

మొదటిపేజీ తరువాయి..

హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం. కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి



సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని హరీశ్‌రావు నిలదీశారు. నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్ఎస్ పార్టీ సహించదు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడుతం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం. కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం అని హరీశ్‌రావు హెచ్చరించారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. అని హరీశ్‌రావు నినదించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967